

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
గురువారం | 24 జులై 2025
పేజీలు 8




## యథేచ్ఛగా చెరువుల ఆక్రమణ

### -ఆనవాళ్లు కోల్పోతున్న చెరువులు, కుంటలు
### -అడ్డగోలుగా శిఖం భూముల కబ్జా
### -పట్టించుకోని అధికార యంత్రాంగం

**వీరబల్లి, మేజర్ న్యూస్:** పల్లెల్లో అడుగంటుతున్న జలవనరులుదిశ, వీరబల్లి మండలంలోని పలు చెరువులు ఆక్రమణకు గురవుతున్నాయి. చెరువు నిండా నీళ్లు ఉంటే అటు మత్స్యకారులకు జీవనోపాధి మిగతా 2లో



# మంచి చేయడం మా పాలసీ,,



### -ప్రతి ఒక్కరికి మంచి చేస్తాం
### -కుల మతాలకు తావు లేకుండా అందరికీ లబ్ధి
### -ఏడాదిలోనే రెట్టింపు సంక్షేమ పాలన
### - సుపరిపాలనలో తొలి అడుగులో తెదేపా
### పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్:** మంచి చెయ్యడం మా పాలసీ అని,కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చేలా కూటమి ప్రభుత్వం సాగుతుందనీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం రాజంపేట పట్టణ పరిధిలోని మన్నూరు 26వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను అందిస్తున్న తీరు, భవిష్యత్తులో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా "సుపరిపాలనలో తొలి అడుగు" ఉత్సాహంగా కొనసాగుతుందని, ప్రజాసమస్యలు తెలుసుకుంటూ, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నామని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు మిగతా 2లో



# అందరి పార్టీ వైయస్సార్ కాంగ్రెస్

### -కులమతాలకు అతీతంగా కొనసాగడమే మా లక్ష్యం,,,
### -అన్నదమ్ముల వాతావరణం లో ప్రతి ఒక్కరూ జీవించాలి,,,
### -అన్ని వర్గాల, మతాల ప్రజలకు అండగా ఉంటా,,
### -కొరముట్ల శ్రీనివాసులు,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్** కులం మతం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలకు అన్ని విధాలా అండగా ఉండడమే వైయస్సార్సీపి లక్ష్యం అని రైల్వేకడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తెలియజేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపారని, ప్రతి కులాన్ని మతాన్ని అక్కున చేర్చుకుని అందరి మన్ననలు పొందారని, ఆయన అడుగుజాడల్లో రైల్వే కోడూరు నియోజవర్గ పరిధిలోని ప్రతి



ఒక్కరికి ఎటువంటి సమస్య ఉన్నా తాము ముందుంటామని, అలాగే కులమతాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉండే ఏకైక ఉద్దేశంతో జగన్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా అందరికీ అందుబాటులో ఉంటామని, భవిష్యత్తులో వైసీపీ అధికారంలోకి వచ్చేలా ప్రతి నాయకుడు, కార్యకర్త అన్నదమ్ములు లా మేలగాలని, సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ఖచ్చితంగా పరిష్కరిస్తామని, ప్రస్తుత పరిస్థితుల్లో కలసి ఉంటే మంచి జరుగుతుందని, అలాగే వైఎస్ఆర్సిపి పార్టీ అందరి పార్టీ అని, వైసీపీ నాయకులు అందరికీ అండగా ఉంటారని ఆయన తెలియజేశారు. అతి త్వరలోనే ప్రజల ముందుకు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతూ సమిష్టి కృషితో రాబోయే ఎన్నికలలో తిరిగి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకునే ఉద్దేశంతో ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆయన తెలియజేశారు.

# పీలేరు పంచాయతీని ఆకస్మికి తనిఖీ చేసిన డిపిఓ డిఎల్ పిఓ

### -నేటి దినపత్రిక సూర్య ఎఫెక్ట్

**పీలేరు,మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో కేంద్రమైన పీలేరు పంచాయతీని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఓ రాధమ్మ డిఎల్పిఓ నాగరాజు బుధవారం సాయంత్రం ఆకస్మికి తనిఖీలు చేశారు. రికార్డులన్నీ తనిఖీ చేశారు మొత్తం ఇదివరకు ఇంటి పనులు బకాయిలు ఎంత వసూలు చేశారు. సిబ్బంది మిగతా 2లో





## గ్రామాల్లో అభివృద్ధి పనులపై వెంటనే చర్యలు చేపట్టాలి
### -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కార్యక్రమంలో ఎంపిక చేసిన 10 గ్రామాలలో అభివృద్ధి పనులపై వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కార్యక్రమం పై వివిధ శాఖల జిల్లా అధికారులు ఎంపీడీవోలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కార్యక్రమంలో 10 గ్రామాలు ఎంపిక అయ్యాయని ఇందులో 8 గ్రామాలకు సంబంధించిన విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్లను ఇంకా సమర్పించలేదని, ఎంపీడీవోలు వెంటనే తయారుచేసి జెడ్పి సీఈఓ ద్వారా అందించాలని ఆదేశించారు. ఎస్సీ జనాభా 50 శాతం కంటే ఎక్కువగా ఉన్న ఈ గ్రామాలలో మౌలిక సదుపాయాలు ఇతర సౌకర్యాల ఏర్పాటు కోసం ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినట్లుగా తెలిపారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు..

## పీలేరు పంచాయతీని ఆకస్మికి తనిఖీ చేసిన డిపిఓ డిఎల్ పిఓ




**(మొదటి పేజీ తరువాయి)**ఎంతమంది ఉన్నారు సిబ్బందికి ఎంతమందికి జీతాలు చెల్లించుతున్నారు అనే విషయాన్ని రికార్డులు తనిఖీ చేసి తెలుసుకున్నారు. గాడి తప్పిన పీలేరు పంచాయతీ అనే వార్త ఈ నెల 20వ తేదీ సూర్య పత్రిక ప్రకటించిన విషయం పాఠకులకు విధితమే. అనంతరం పంచాయతీ లో నీటి సరఫరా, శానిటరీ లైటింగ్ లో ఎంత మంది పనిచేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు మొత్తం 121 మంది పనిచేస్తున్నారు అని రికార్డుల్లో ఉన్నది. ఒక్కొక్కరిని పిలిచి విచారించి విచారణలో 121 మంది గాను 114 మంది పనిచేస్తున్నట్లు తేలింది ఏడు మంది ఎక్కువగా చూపించారని ఇన్చార్జి కార్యదర్శి లతీఫ్ ఖాన్ వివరణ ఇవ్వాలని కోరారు. 3మహిళలను వర్కర్స్ స్వీపర్ పని నియమించినప్పటికీ వారు కార్యాలయంలో కుర్చీలలో కూర్చొని టైం పాస్ చేస్తూ ఉన్న విషయాన్ని తెలుసుకొని వారిని హెచ్చరించారు. ఇతర స్వీపర్లు వలే మీరు కూడా వీధుల్లోకి వెళ్లి శుభ్రం చేయాలని ఆదేశించారు. స్వీపర్లుగా ఉన్న వారు ఉదయం 5 గంటలకి హాజరు పట్టిక కు కు హాజరు అవ్వాలని ఆదేశించారు. కాంట్రాక్ట్ బిల్ కలెక్టర్ లుగా చెప్పుకుని తిరుగుతున్న వారు కూడా స్వీపర్లే కిందకే వస్తారని వారు కూడా ఆఫీసుల్లో కుర్చీలో కూర్చొని మేము పెద్ద అధికారులము అని చెప్పుకుంటున్నారు. కానీ కలెక్షన్లకు వెళ్లకుండా ఆఫీసుల్లోనే కూర్చొని కాలయాపనం చేస్తున్న వారిని వారిపై చర్యలు తీసుకొని వారిని కూడా తొలగిస్తామని హెచ్చరించారు. వసూళ్లు బాగా తగ్గాయని ఈరోజు నుంచి ప్రతి ఒక్కరు ఆఫీస్ సమయంలో అందుబాటులో ఉండాలని ఏంటి బకాయిలు వీధి దీపాలు వెలగడం లేదు నీటి సమస్యలు ఉన్న వెంటనే స్పందించి పట్టణ ప్రజల సమస్యలు తీర్చాలని ఇకపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాధమ్మ నాగరాజు హెచ్చరించారు.

# యథేచ్ఛగా చెరువుల ఆక్రమణ




**(మొదటి పేజీ తరువాయి)**లభిస్తుండగా, ఇటు వ్యవసాయదారులకు సాగునీటికి డోకా ఉండకపోయేది. కానీ అక్రమార్కులు చెరువులను చెరబడుతుం డడంతో చెరువులు ఆనవాళ్లను కోల్పోతున్నాయి. వీరబల్లి మండలంలోని, అన్ని, గ్రామ పంచాయతీల పరి ధిలోని చెరువులు ఆక్రమణకు గురవుతున్నాయని, వర్షాభావ పరిస్థితులలో నిత్యం తల్లడిల్లే గ్రామాలకు కీలక జలధారమైన చెరువులను కొందరు ఆక్రమించి సాగు చేసుకుంటున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరో పిస్తున్నారు. ఇటు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సైతం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. దీంతో అక్రమా ర్కులు పెట్రేగిపోతూ చెరువులను సులువుగా ఆక్రమిం చుకుంటున్నారు. చెరువుల సంరక్షణలో కీలకమైన మూడు శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపంతో పల్లెలకు జీవనాడులైన చెరువులకు శాపంగా మారగా, అక్రమార్కులకు వరమైంది. గ్రామస్తులకు చెరువు పక్కన సాగు చేసుకునే కొంతమంది సాగు చేసుకుంటు న్నారు. అంతేకాక బయట నుంచి జేసీబీ సహాయంతో ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తూ చెరువును పొలంగామారుస్తున్నారు. దీనివల్ల చెరువు విస్తీర్ణం తగ్గిపోయి నీటిని నిల్వ సామర్థ్యం తగ్గుతుందని పలువురు అభిప్రా యపడుతున్నారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో చెరువుల పక్కన ఉన్న పట్టాదారులు చెరువులోకి తమ పొలాలను -విస్తరించుకుంటూ ఆక్రమించుకుం టున్నారు. అడిగే వారు లేకపోవడంతో చెరువు చుట్టూ వ్యక్తుల ఆగడాలకు హద్దు లేకుండా పోతోంది. చెరువులకు నిర్దిష్టమైన హద్దులు లేకపోవడంతో అక్రమా ర్కులు యథేచ్ఛగా ఆక్రమించుకుంటున్నారు. కొంతమంది వ్యక్తుల చర్యల వల్ల చెరువుల పరిమాణంఆనవాళ్లు కోల్పోతున్న చెరువులు, కుంటలు

**పల్లెల్లో అడుగంటుతున్న జలవనరులు**

తగ్గిపోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రబీ సీజన్లో కొంతమంది చెరువులలో నీరు తగ్గిపోవ డంతో సాగు చేసుకుంటూ ఏకంగా చెరువు హద్దులనే చెరిపి వేస్తుండడంతో చెరువులు తమ ఉనికిని కోల్పోతు న్నాయి. చిన్న చెరువులో నీరు తగ్గిపోయిన ప్రాంతాన్ని పొలంగా మారుస్తూ అటు సాగునీరుకు ఇటు మత్స్యకారుల జీవనోపాధికి గండి కొడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత చెరువులు, కుంటల ఆక్రమణలు కొంత తగ్గినా మళ్లీ క్రమంగా ఊపందుకుంటున్నాయి. వెంటనే అధికారులు స్పందించి చెరువులకు హద్దులు నిర్ణయించి ఆక్రమణకు గురవుతున్న చెరువు శిఖం భూములను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువుల సంరక్షణకు నడుం బిగించాలని పలువురు కోరుకుంటున్నారు.



## మంచి చెయ్యడం మా పాలసీ,,

**(మొదటి పేజీ తరువాయి)**తెలియజేశారు.అదేవిధంగా రాబోయే నాలుగేళ్లలో ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులకు,అన్ని పథకాలు అందేలా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు.వైకాపా సంవత్సర పాలనలో జరిగిన అభివృద్ధి కంటే కూటమిపాలనలో రెట్టింపు సంక్షేమం అందించామన్నారు.త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తామన్నారు.ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ,జగన్ రెడ్డి ఎన్నికల్లో ఓడిపోయిన 'రీకాల్ చంద్రబాబు' కార్యక్రమం చేపట్టడం సిగ్గుచేటని వైకప్ప పార్టీ ఇప్పటికే కాలగర్భంలో కలిసిపోయిందని చమర్తి ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల



కుమార్,సీనియర్ నాయకులు గీతాంజలి రమణ,కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి,పట్టణ ప్రధాన కార్యదర్శి అబూబకర్,క్లస్టర్ ఇంచార్జ కొల్లిరెడ్డయ్య, ముస్లిం మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎస్కే కరీమ్,కౌన్సిలర్ మీసాల వెంకటసుబ్బయ్య, కౌన్సిలర్ చంద్రమౌళి, జి.వి సుబ్బరాజు, వార్డు అధ్యక్షులు బోనం పట్టాభి,హుమయున్, తుపాకుల ఖాదర్ భాషా,తుపాకుల గోపి,మందా శ్రీనివాసులు, హుస్సేనయ్య తేజాల ఆనంద్,ఎన్టీఆర్ కేశవ,పరశురాం నాయుడు,సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

**ఇంటిపేరు మార్పు**

డోర్ నెంబర్ : 17-561-11P, NVR Street, MaDanaPalle, Annamayya Dist
L AVINASADEPPA
D/O J.K.FRANCIS అనబడే నేను 10వ తరగతి, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లలో S.LAVINAగా ఉన్నా పేరును LAVINA SADEPPA ఇంటి పేరు మార్చడం జరిగింది.

## దౌర్జన్యంగా బెదిరిస్తున్నారని ఫిర్యాదు

### -న్యాయం చేయాలని సిఐకి విజ్ఞప్తి

**రాయచోటి ప్రతినిధి మేజర్ న్యూస్:** కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ను సైతం లెక్కచేయకుండా దౌర్జన్యంగా నా స్థలంలోకి వచ్చి బెదిరిస్తున్నారని రాయచోటి పట్టణం ఎస్ ఎన్ కాలనీలో నివాసంలో ఉంటున్న దశరథ రామిరెడ్డి బుధవారం నాడు అర్బన్ సీఐ వెంకట చలపతికి ఫిర్యాదు చేసినట్లు మీడియాకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి గ్రామ పొలం సర్వేనెంబర్ 553 లో పిడిఆర్ ఫంక్షన్ హాల్ ను నిర్మించుకొని అనుభవించు కుంటున్నానని తెలిపారు. ఈ ఫంక్షన్ హాలుకు దక్షిణ వైపున 40 అడుగుల సిమెంటు రోడ్డు వేసుకొని ఉన్నానని తెలిపారు. సదరు స్థలం విషయంలో 2021 లో రాయచోటి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో వాజ్యం దాఖలు చేయడం జరిగిందన్నారు. రాయచోటి పట్టణం ఎన్జీవో కాలనీలో నివాసం ఉంటున్న మాడెం ఆదినారాయణ రెడ్డి పైన దావ దాఖలు చేసి ఇంజక్షన్ ఆర్డర్ ను పొంది ఉన్నామని తెలిపారు. సదరు ఆదినారాయణ రెడ్డికి ఎలాంటి హక్కు లేకున్నా అతని భార్య అల్లుళ్ళు మరియు కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా వచ్చి మా సిమెంట్ రోడ్డును స్వాధీనం చేసుకుని కూసాలు నాటుతున్నా రన్నారు. ఇదేమిటి నా స్థలములో దౌర్జన్యంగా కూసాలు నాటు తున్నారని ప్రశ్నించగా ప్రభుత్వ మాది నీకు దిక్కు ఉన్నచోట చెప్పుకోపో అని బెదిరించు చున్నారన్నారు. ఈ విషయమై అర్బన్ సీఐ కి ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసినట్లు ఆయన వివరించారు.

## సమాచార హక్కు చట్టంను సద్వినియోగం చేసుకోండి



**కలికిరి మేజర్ న్యూస్:** సమాచార హక్కు చట్టాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారిణి హేమలత కోరారు. కలికిరి మండలం అద్దవారి పల్లి గ్రామ రైతు సేవా కేంద్రంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశం పౌర సమాచార అధికారి విధులను వివరిస్తూ సమాచార హక్కు చట్టంపై దరఖాస్తు చేసుకున్న వారికి కాలపరిమితి గురించి, నియమ నిబంధనల గురించి తెలియజేశారు. మరియు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం గురించి ప్రజలకు తెలియజేసే బోర్డులను కూడా అమర్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అద్ద వారి పల్లి, గుండ్లూరు రైతు సేవా కేంద్రం ఇన్చార్జులు ఎం నగేష్ నాయక్, ప్రమీల, రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి



**కలకడ,మేజర్ న్యూస్:** ఈరోజు మధ్యాహ్నం 12:30 గంటలకు స్థానిక కస్తూరిబా పాఠశాలను మండల ప్రత్యేక అధికారి దయాకర్,ఎంపీడీవో భాను ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి మునీంద్రనాయక్,ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినిలతో పాఠశాలలో అందిస్తున్న భోజనం,వసతి సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠ్యపుస్తకాలు,నోటి పుస్తకాలు, యూనిఫామ్, బెడ్డింగ్ , మెటీరియల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు విద్యార్థినీలతో కలిసి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ భావన రెడ్డి విలేకరుల సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రజలు సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు తమ ఇండ్ల వద్ద మురికి నీరు నిల్వ ఉండకుండా పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తమ ఇండ్లలో ఉన్న నీళ్ల తొట్లలో నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. జ్వరాలు ఉన్నచోట్ల మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశామనీ అలాగే మండలంలో గ్రామాల్లో సీజన్ వ్యాధులు ఉన్నట్లయితే ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తెలియజేయాలని వెంటనే మెడికల్ క్యాంపులు ఏర్పాటు మందులు పంపిణీ చేస్తామని అన్నారు. గ్రామాల్లో మురికి కాలువల్లో నీరు నిల్వ ఉన్నట్లయితే దోమలు చేరి ఆ దోమల కాటుల వలన డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ జ్వరాలు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎవరికైనా జ్వరం వచ్చినట్లయితే ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆమె తెలియజేశారు.



## సమాచార హక్కు చట్టంపై మండల స్థాయి అవగాహన కార్యక్రమం



పుల్లంపేట,మేజర్ న్యూస్‌బీ పుల్లంపేట మండలంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండలం మండల అగ్రికల్చర్ ఆఫీసు నందు మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పై రైతు సేవా కేంద్ర సిబ్బందికి ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి సమాచారం అనే అంశం పైన అందరికీ అవగాహన కల్పించడం జరిగింది. మనం చేసే పనిలో సమాచారాన్ని భద్రపరచుకోవాలని అలా భద్రపరచుకున్న సమాచారం అధికారులకు వచ్చినప్పుడు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పడం జరిగింది. రైతులు ప్రజలు గవర్నమెంట్ ఆఫీసు నందు వచి వారు అడిగిన సమాచారాన్ని తప్పకుండా మనం అందించాలని తెలియజేయడం జరిగింది. అలా సమాచారాన్ని అన్ని రైతు సేవా కేంద్ర లయాల్లో ఉండాలని మండల వ్యవసాయ అధికారి తెలియజేయడం జరిగింది.రైతు సేవా కేంద్ర సిబ్బంది అందరూ కూడా ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన ఈ పంట నమోదు ప్రతి రైతు కూడా చేయాలని ఆదేశించడం జరిగింది. పకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను గుర్తించి వారందరినీ కూడా ఈ పంట నమోదులో అప్డేట్ చేయాలని పకృతి వ్యవసాయ ఇంచార్జి మస్తాన్ తెలియజేయడం జరిగింది. పకృతి వ్యవసాయ గ్రామాలలో మరియు పకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను గుర్తించి వారి నమోదును ఈ పంట చేయించాలని మరియు గ్రామస్థాయిలో ఉన్న పకృతి వ్యవసాయ సిబ్బందిని కలిసి రైతులకు చేయించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మధ్యాహ్న భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలి : తహసిల్దార్ ఖాజాభీ



**వీరబల్లి,మేజర్ న్యూస్:**ప్రభుత్వం పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ఖాజాభీ విద్యార్థులకు సూచించారు. బుధవారం మట్లి పెద్దూరు ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజనాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా అన్ని పాఠశాలల్లో అమలు చేస్తోందని ప్రాంతాలవారీగా రుచికరమైన ఆహారాన్ని అందించేందుకు వేరువేరు మెనూలను అమలు చేస్తోందని విద్యార్థులు వీటన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు.వివిధ తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యా యులకు పలు సూచనలు చేశారు.నిర్మాణంలో ఉన్న భవనాన్ని పూర్తి చేయించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. జయన్న కోరగా వెంటనే పనులు ప్రారంభించేటట్లుగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. మూసివేసిన ప్రభుత్వ వసతి గృహాన్ని మళ్లీ మా ఊర్లో తెరిపించాలని స్థానిక టిడిపి నాయకులు గుదే నాగభూషణం నాయుడు కోరగా వెంటనేపై అధికారులకు ఈ విషయాన్ని తెలియపరిచి వసతి గృహాన్ని మళ్లీ తెరిపించేందుకు కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. మట్లి సర్పంచ్ నాగార్జునాచారి పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ను నిర్మించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.

# ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యమే మా బిడ్డకు శాపం..



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మసీదు వీధికి చెందిన బాబ్ జాన్,రిహానా కుమార్తె అంజు(24) తొలిచూరి కాన్పు కోసం తంబళ్లపల్లెకు వచ్చింది. ఆస్పత్రిలో వైద్య సిబ్బంది ఆమెకు సకాలంలో పరీక్షలతో పాటు ఆరోగ్య సూత్రాలు సూచించారు. అంజుకు ఆగస్టు ఒకటో తేదీ డెలివరీ డేట్ ఇచ్చారు. ఈ కోవలో గత శనివారం మధ్యాహ్నం అంజు కు నొప్పులు రావడంతో తంబళ్లపల్లె ఆస్పత్రికి తరలించారు. అక్కడి గైనకాలజిస్టు అంజుకు పరీక్షల నిర్వహించి సుఖ ప్రసవం అయిపోతుందని కంగారు పడవద్దు అని ఇక్కడే ఉండాలని సూచించారు. రాత్రి పది గంటల నుండి నొప్పులు ఎక్కువ కావడంతో అప్పటికి గైనకాలజిస్ట్ లేకపోగా నర్సులు ప్రసవం జరుగుతుందని కాలయాపన చేస్తూ రాత్రి ఒంటిగంట వరకు తమ ప్రయత్నాలు చేసి విఫలమవడంతో చేతులెత్తేసి మదనపల్లికి తీసుకెళ్లాలని సూచించారు. దీంతో అంజు కుటుంబ సభ్యులు అవాక్కై 108కు ఫోన్ చేస్తే అందుబాటులో లేకపోగా విధిలేని పరిస్థితుల్లో ప్రైవేటు అంబులెన్స్ లో మదనపల్లె ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య సిబ్బంది శిశువు గర్భంలోనే మృతి చెందినట్లు గుర్తించి ఆపరేషన్ చేసి మృత శిశువును బయటకు తీసి తల్లి ప్రాణాన్ని కాపాడారు. ఈ విషయం బయట పొక్కకుండా తంబళ్లపల్లె వైద్య సిబ్బంది పడరాని పాట్లు పడ్డారు. అయితే అంజు కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ వెంటనే స్పందించి ఈ విషయంపై విచారణ కమిటీని ఆదేశించారు. బుధవారం తంబళ్లపల్లె సిహెచ్సిలో పీలేరు సివిల్ సర్జన్ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, సివిల్ సర్జన్ డాక్టర్ శ్రీలత లు తంబళ్లపల్లె మెడికల్ ఆఫీసర్ తేజస్వి, నర్సులు, నైట్ డ్యూటీ సిబ్బంది, అంబులెన్స్ సిబ్బంది తో బిడ్డను పోగొట్టుకున్న అంజు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను విచారణ కమిటీ సభ్యులు విడివిడిగా విచారణ చేసి వారి వద్ద నుండి స్టేట్మెంట్లు రికార్డు చేసి నివేదికలు జిల్లా కలెక్టర్కు పంపనున్నట్లు వారు విలేకరులకు తెలిపారు.తంబళ్లపల్లె ఆసుపత్రిలో సుఖ ప్రసవం చేస్తారని నమ్మకంతో నా కుమార్తెను చేరిస్తే ఇదిగో అదుగో అంటూ కాలయాపన చేసి గర్భంలోనే చిన్నారిని చంపేశారని, కనీసం అంబులెన్స్ అందుబాటులో లేకపోగా చివరికి ప్రైవేటు అంబులెన్స్ లో మదనపల్లికి వెళ్లి కుమార్తెను దక్కించుకున్నట్లు కమిటీ సభ్యుల ముందు బోరున విలపించింది. మా వల్ల కాదని చెప్పి ఉంటే మా చిన్నారి మాకు దక్కేదని ఇక్కడి వైద్యులు, నర్సుల నిర్లక్ష్యమే మా బిడ్డ ప్రాణం తీసినట్లు కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుఖ ప్రసవం జరుగుతుందని ఆసుపత్రికి వస్తే నిర్లక్ష్యంగా వ్యవహరించి శిశువు మరణానికి కారణమైన డాక్టర్లు, సిబ్బంది పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఇలాంటి చర్యల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, బీసీ నాయకుడు పురుషోత్తం, వెంకట్ రెడ్డి, మాదారపు చంద్రశేఖర్, నరేంద్ర పలువురు డిమాండ్ చేశారు.

## మహిళలు పారిశ్రామిక వేత్తలు కావాలి

### -మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు

**వీరవల్లి, మేజర్ న్యూస్:** మండలం మహిళలు పారిశ్రామిక వేత్తలు కావాలని మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు పేర్కొన్నారు. బుధవారం నాడు మండల పరిషత్ స భాభవనంలో జరిగిన మండల మహిళా సమాఖ్య జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల ద్వారా అధిక మొత్తంలో రుణాలు పొందుతున్నారని వాటి ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆధాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలాన్నారు. ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాసల్ రెడ్డి మాట్లాడుచు అన్ని సంఘాలు సక్రమంగా జరిగినప్పుడే అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు.మంచి జీవనోపాదులు ఏర్పాటు చేసుకోవాలన్నారు.లీగల్ కో ఆర్డినేటర్ ఆనంద్ బాబు మాట్లాడుచు సంఘాల సమావేశలు, పుస్తకం నిర్వహణ ద్వారా పారదర్శకత ఉంటుందన్నారు.



# జల జీవన్ మిషన్ పథకం ద్వారా నియోజకవర్గానికి త్రాగునీరు...ప్రజా దర్బార్ కార్యక్రమంలో నల్లారి



**వాల్మీకిపురం మేజర్ న్యూస్ :** గండికోట రిజర్వాయర్ నుంచి నియోజకవర్గానికి తాగునీరు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో పీలేరు నియోజకవర్గ మండలాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపబోతున్నట్టు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి చెప్పారు. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మండల అధికారులు ప్రజాప్రతి నిధులునాయకులుకార్యకర్తలతో"ప్రజాదర్బార్" కార్యక్ర మాన్నినిర్వహించారు.ఇందుకోసం గండికోట రిజర్వాయర్ నుంచి పీలేరు, తంబళ్లపల్లె నియోజక వర్గాలకు 2000 కోట్ల నిధులతో పైపులైన్లు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.గుట్టం కొండ కేంద్రంగా రైతుల దగ్గర పది ఎకరాలు భూమి సేకరించి పంపింగ్ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. అక్కడినుండి పైప్ లైన్ ద్వారా ఆరు మండలాలకు నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు జల జీవన్ మిషన్ ద్వారా చేపట్టబోయే ఈ ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సూపర్ సిక్స్ పథకాలు అమలు కు పెద్దపీట వేస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. పెంచిన పెన్షన్లతో పాటు డీఎస్సీ పోస్టుల భర్తీ ఉచిత గ్యాస్ తల్లికి వందనం తదితర పథకాలు ప్రజలకు చేర్చడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. వచ్చే ఆగస్టు నుంచి అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు పెట్టుబడి సాయం విడతల వారీగా రైతుల వ్యక్తిగత ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తుంటే వైకాపా నాయకులు అవినీతి సుడిగుండంలో చిక్కుకుని పసలేని ఆరోపణలు చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని



ఎమ్మెల్యే హితవు పలికారు. నియోజకవర్గ వ్యాప్తంగా అవసరం మేరకు అధికారులు ప్రతిపాదించిన ప్రతిచోట అభివృద్ధి పనులకు అనుమతులు మంజూరు చేశామని ఎమ్మెల్యే అన్నారు. ఇంకను అభివృద్ధి పనుల ప్రతిపాదన లకు అనుమతులు ఇచ్చి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామనిఎమ్మెల్యేఅన్నారు.ఈ క్రమంలో నాయకు లు అధికారులు సమన్వయంతో పనులు చేసుకోవాలని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉన్నతా ధికారులు, రైతులు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉండాలి

### మండల వ్యవసాయ శాఖ అధికారి స్రవంతి

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలం బురకాయలకోట పంచాయతీలో బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి స్రవంతి రైతు సేవా కేంద్రంలో సమాచార హక్కు చట్టం 2005 పై మండల స్థాయి మరియు గ్రామస్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి స్రవంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాచార హక్కు చట్టంపై పూర్తిగా అవగాహన కల్పించి వివిధ సెక్షన్లు గురించి తెలుసుకోవాలని, సెక్షన్ 6,7 (1) ప్రకారం దరఖాస్తు చేసుకున్న వ్యక్తులకు 30 రోజుల్లో అడిగిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో ఇవ్వాల్సి ఉందని తెలిపారు. సెక్షన్ 4(1)(సి) ప్రకారం కార్యాల యంలో సమాచార హక్కు బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో పౌర సమాచార అధికారి పేరు, హోదా మొబైల్ నెంబర్, సహాయ పౌర సమాచారం అధికారి పేరు హోదా మరియు మొబైల్ నెంబర్ హోదా స్పష్టంగా కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు. సెక్షన్ 7 లో కాల పరిమితి కులంకుశంగా వివరించారు. సెక్షన్ 8,9 లలో బాహిర్గతం నుండి మినహాయించబడిన సమాచార వర్గాలను వివరించారు సెక్షన్ 19(1) ప్రకారంపై స్థాయి అధికారులకు అప్పీల్ చేసు కోవచ్చు అన్నారు సెక్షన్ 20(1) (2) ప్రకారం సమాచారం పూర్తి స్థాయిలలో లేదా సంతృప్తి కలగని సమాచారం ఇవ్వని సందర్భాలలో సమాచార అధికారిపై జరిమానా క్రమశిక్షణ చర్యలు తీసు కోవాలని సూచించారు. సమాచారం తెలుసు కోవడం ప్రజల హక్కు సమాచార హక్కు చట్టం ప్రకారం కోరిన సమాచారం అందుబాటులో లేకుంటే సంబంధిత శాఖల అధికారులకు సదరు దరఖాస్తు బదలాయించవచ్చునన్నారు. రిజక్ట్ చేసిన సందర్భాలలో కారణాలు తెలపాల్సి ఉందన్నారు. కావున కోరిన సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత సంబంధించిన సమాచార అధికారిపై ఉందన్నారు. ప్రజలు ఈ సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకొని అవసరమైన సమాచారాన్ని ప్రభుత్వ అధికారులకు సంస్థల నుండి పొందగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రాల వ్యవసాయ ఉద్యాన సహాయకులు కృష్ణ, రవీంద్ర నాయక్, వెంకటేష్, దినేష్ మరియు పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.




తంబళ్లపల్లె :ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం 2005 పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఏవో రమణకుమార్ పిలుపునిచ్చారు. బుధవారం తంబళ్లపల్లె మండలంలోని ఎద్దులవారి పల్లి వ్యవసాయ కార్యాలయంలో ఏవో రమణ కుమార్ సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమంలోప్రజలుతమకు కావలసిన సమాచారం ప్రతి శాఖ నుండి సంబంధిత పౌర సమాచార అధికారికిదరఖాస్తుచేసి సమాచారం పొందవచ్చునని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సురేష్, ప్రజలు పాల్గొన్నారు.

# దుకాణదారులకు నోటీసులు అందించిన అధికారులు



**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న ఫుట్ పాత్ పై అక్రమంగా నిర్మించిన దుకాణాలను తొలగించాలని మండల అభివృద్ధి అధికారి హరి నారాయణ, తాసిల్దార్ ప్రదీప్, ఎస్ఐ నరసింహుడు, దుకాణదారులకు ఏడు రోజులలోగా ఫుట్పాత్ పై దుకాణాలు తొలగించాలని నోటీసులు అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఫుట్పాత్ పై దుకాణాలుఉండడంతోఫుట్బాల్ పై నడవవలసిన పాదాచారులు రోడ్డుపైకి నడుస్తూరావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.అందువలన వారికి నోటీసులు అందజేసి గడువు ఇవ్వడం జరిగిందని, గడువులోగా తొలగించిన ఎడల వారిపై చర్యలు చేపట్టి తొలగిస్తామని అధికారులు దుకాణదారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హైవే అధికారులు, పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపాక అభివృద్ధి పనులకు టీటీడీ బోర్డు ఆమోదం పోతు గుంట కృషి ఫలితం

### పోతు గుంట రమేష్ నాయుడు విజ్ఞప్తి మేరకు టీటీడీ బోర్డు తాళ్లపాక అభివృద్ధి పనులకు ఆమోదం

**రాజంపేట,మేజర్న్యూస్ :** తాళ్లపాక అన్నమయ్య ధ్యాన మందిరందగ్గర బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లాఇన్చార్జిపోతుగుంటరమేష్నాయుడు మాట్లాడుతూపద కవితా పితామహుడు తొలి తెలుగు వాగ్గేయ కారుడు అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక గ్రామాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు గ్రామంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై టీటీడీ ఈవో దృష్టికి టిటిడి పాలక మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి ద్వారా తీసుకెళ్లి నిన్న జరిగిన టీటీడీ పాలకమండలి సమావేశంలో చర్చ జరిగే విధంగా చేసి నిధులు మంజూరుకు ఎనలేని కృషి చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి రాజంపేటకు చెందిన పోతు గుంట రమేష్ నాయుడుని తాళ్లపాక గ్రామస్తులు గ్రామంలోని అన్నమాచార్య ధ్యాన మందిరంలో అన్నమయ్య విగ్రహం వద్ద పూలమాలలు శాలువాలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా తాళ్లపాక గ్రామస్తులు మాట్లాడుతూ తాళ్లపాక గ్రామ అభివృద్ధి చేయాలని పోతు గుంట రమేష్ నాయుడు పలుమార్లు టీటీడీ అధికారులకు గ్రామ మాజీ సర్పంచ్ ఉద్దండం బ్రహ్మయ్య తనయుడు ఉద్దండం సుబ్రహ్మణ్యంతో కలిసి వెళ్లి టీటీడీ ఈవో శ్యామల రావుకు 16 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి తాళ్లపాక రహదారిని విస్తరించి రోడ్డుకి ఇరువైపులా కవులు కళాకారులు విగ్రహాలు ప్రతిష్టించి లైటింగ్ మరియు దేవుని పాటలతో కూడిన మైక్ సెట్టింగ్ అరేంజ్మెంట్. తాళ్లపాక చెరువులో అన్నమయ్య కూర్చునిపదకవితలురాస్తున్నట్లుగా విగ్రహం ఏర్పాటు చేయాలని, సంగీత,నృత్యకళాశాలలతోపాటు మ్యూజియం , సుదర్శన్ ,లడ్డు కౌంటర్లను ఏర్పాటు చేయాలని అలాగే అన్నమయ్య గతంలో ఎలా జీవించి ఉన్నారో అలాంటి చిత్రాన్ని ఒక చిన్నఇంటినినిర్మించడంధ్యానమందిరాన్ని పునర్నిర్మించడం 108 అడుగుల విగ్రహం దగ్గర ఉన్న వెంకటేశ్వర స్వామి గుడిని నవంబర్లోప్రారంభిస్తారనిచెప్పడం విన్నవించడం తో స్పందించిన ఈవో శ్యామల రావుటిటిడి బోర్డు మీటింగ్లో 16 అంశాలను అజెండాగా పెట్టి తాళ్లపాక



అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని చెప్పారు. ఇందుకు టిటిడిఈవో శ్యామల రావుకు, చైర్మన్ బిఆర్ నాయుడుకు, జేఈవోవీరబ్రహ్మం లకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు. త్వరలో గ్రామస్థులం కలిసి తిరుపతికి వెళ్లి వారిని కూడా సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేస్తామనిచెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులువై సురేష్ రాజు, పట్టు పోగుల ఆదినారాయణ, తోట నగేష్, పి పాపయ్య తాళ్లపాక గ్రామస్తులు ఉద్దండం సుబ్రహ్మణ్యం, జవ్వాజి అదృష్టదీపుడు, జవ్వాజి మోహన్ రావు, జవ్వాజి వంశీ, కొత్తపల్లి నరేంద్ర, రామ గోవిందు, వెంకటరాజులతోపాటుతాళ్లపాక గ్రామస్తులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ విధులు, పెట్రోలింగ్ కోసం నూతన వాహనాలు

▪ హెల్మెట్ బరువు కాదు బాధ్యత ▪ ఫోన్ పగిలితే మరొకటి కొనుక్కోవచ్చు తల పగిలితే జీవితాన్నే కోల్పోతాం

▪ హెల్మెట్ అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ▪ హెల్మెట్‌తో ప్రాణాలకు రక్ష





**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ప్రజలకు సూచించారు. ట్రాఫిక్ విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది కోసం, మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ద్విచక్ర వాహనాలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు 16 వాహనాలను అన్నమయ్య జిల్లాకు కేటాయించారన్నారు. వాటిని బుధవారం స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణలో జిల్లా ఎస్పీ ప్రారంభించారు.అనంతరం ప్రజలకు హెల్మెట్ యొక్క ప్రాధాన్యత గురించి. అవగాహన కల్పించే విధంగా ఎస్పీ పోలీసు అధికారులు, సిబ్బంది, కళాశాల విద్యార్థులతో కలసి హెల్మెట్ ధరించి పోలీసు ప్రధాన కార్యాలయం నుండి, మాసాపేట, ఠాణా సర్కిల్, బంగ్లా సర్కిల్, శివాలయం సర్కిల్ వరకూ తిరిగి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం వరకూ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ బరువు కాదు, బాధ్యత అన్నారు. హెల్మెట్ తో పాటు క్లిప్ పెట్టుకోవడం కూడా ముఖ్యమేనన్నారు. హెల్మెట్ ను నిబంధనల కోసం కాదు, ప్రాణ రక్షణ కోసం ధరించాలన్నారు. చిన్న తప్పిదంతో ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని ప్రజలకు సూచించారు. మూడు, నాలుగేళ్లు ఉండే మొబైల్ ఫోన్ కింద పడకుండా జాగ్రత్తలు తీసుకుంటాం పడ్డా పగిలిపోకుండా ఖరీదైన స్క్రీన్ గార్డు వేయిస్తాం మరి ఎంతో విలువైన జీవితం మాటేంటీ? చాలామంది జుట్టు ఊడు తుందనో తలపై బరువు అనో వెళ్లేది తక్కువ దూరమే అన్న కారణంతోనో హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తు న్నారన్నారు. ఇది నిబంధనల్ని ఉల్లంఘించడమే కాదు విలువైన ప్రాణాన్ని ప్రమాదంలోకి నెట్టడమే అన్నారు. కొందరు చలాన్ల భయంతో హెల్మెట్ కొంటున్నా నాణ్యత ఉండదు. ఫోన్ పగిలితే మరోటి కొనుక్కోవచ్చు. తల పగిలితే జీవితాన్నే కోల్పోతాం, మన పై ఆధారపడ్డవాళ్లను రోడ్డున పడేసినట్లే అందుకే హెల్మెట్ లేకుండా ప్రయాణం ప్రాణాంతకమన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్న వారిలో ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులేనని, తలకు బలమైన గాయాలే ఎక్కువ మరణాలకు కారణం అవుతున్నా యన్నారు. దీనికి ప్రధాన కారణం హెల్మెట్ ధరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడమేనన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ద్విచక్ర వాహనంలో వెనుక వైపు కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలన్నారు. తలకు గాయాలు కాకుండా హెల్మెట్ రక్షణ కల్పిస్తుందన్నారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు వేగవంతంగా ఆ ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులకు సహాయం అందించడానికి, పోలీసు సిబ్బంది గస్తీ నిర్వహిస్తూ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు, రోడ్డు సేఫ్టీ, మహిళల రక్షణ కోసం, నైట్ పెట్రోలింగ్, డే బీట్స్ కోసం, జన సమూహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో, సాయంత్రం వేళ కళాశాలల పరిధిలో మహిళల భద్రత కోసం, అనుకూలంగా ఉండే 16 ద్విచక్ర వాహనాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ కార్యాలయం నుండి అన్నమయ్య జిల్లాకు కేటాయించారన్నారు. వాటిలో ఒక రాయల్ ఎన్ఫీల్డ్ క్లాసిక్ (బుల్లెట్) టీవీఎస్ అపాచీ ఆర్ టి ఆర్ ద్విచక్ర వాహనాలు 15 ఉన్నాయన్నారు. వీటికి పోలీస్ సైరన్, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, ప్రధమ చికిత్స కిట్ లతో పాటు ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని జత చేయడం జరిగిందన్నారు. జిల్లాలో రాజంపేట , రాయచోటి, మదనపల్లి సబ్ డివిజన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రాంతాలలో ట్రాఫిక్ ను క్లియర్ చేయడానికి, పెట్రోలింగ్ నిర్వహించేందుకు, మహిళల భద్రతకు, ఈ ద్విచక్ర వాహనాలను వినియోగిస్తామన్నారు. నూతన ద్విచక్ర వాహనాలు ట్రాఫిక్ క్రమబద్ధీకరించే పోలీస్ సిబ్బందికి వారి విధులు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. ప్రజలు ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే డయల్ 112 కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి, రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే, మదనపల్లి డిఎస్పీ మహేంద్ర, రాయచోటి డిఎస్పీ యం.ఆర్. కృష్ణమోహన్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, సీఐ లు, ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐ లు, ఇతర పోలీస్ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మండల పి4 సమావేశం




**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు గ్రామ పంచాయతీ సచివాలయం 2 నందు బుధవారం మండల స్పెషల్ ఆఫీసర్ పిల్లై మరియు ఎంపీడీవో రాధాకృష్ణ , తహసిల్దార్ అమరేశ్వరి ఆధ్వర్యంలో పి4సమావేశం నిర్వహించారు. అందులో బంగారు కుటుం బాలుగా 22 కుటుంబాలను గుర్తించారు. వారికి మార్గదర్శకులుగా ఇద్దరినీ ఎంపిక చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ సునీల్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుశీల్ కుమార్ మరియు నందలూరు,పంచాయతీ కార్యదర్శి, సిడివిపి మెంబరు, సచివాలయం సిబ్బంది, మార్గ దర్శకులుబంగారు కుటుంబాలు పాల్గొన్నారు

# విదేశాలలో విద్యా, ఉపాధికి వెళ్లిన యువత బందీలు చేశారు

▪ మంచి ఉద్యోగమని ఎర చూపి వారిని బందీలుగా మార్చారు ▪ దేశం నుండి వందల సంఖ్యలో వారి వలలో పడ్డారు

▪ స్వదేశానికి వచ్చేందు ఆస్కారం లేకుండా చేస్తున్నారు ▪ కడుపు కూటి కోసం వెళ్తే ఆక్కడి వారు చేస్తున్న వాటిని ఖండించాలి



ఎంపీ మేడా రఘునాథరెడ్డి (ఫైల్ ఫొటో)

**నందలూరు మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ సీపీ రాజ్య సభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి బుధవారం పార్లమెంటు సమావేశాలు భాగంగా రాజంపేట నియోజక వర్గంలోనీ ఉపాధికోసం, చదువుల కోసం మయన్మార్ దేశంకు వెళ్ళడం జరిగిందని ఆ దేశం వారు మొదట మంచి మాటలతో ఇక్కడి యువతకు ఆశలు చూపి అక్కడికి వెళ్ళిన తర్వాత వారిని వద్దనుండి పాస్ పోర్ట్ తీసుకొని వారిని చిత్రహింసలు గురిచేస్తున్నారు అని ఆయన తెలిపారు. ఎన్నో ఆశలతో మయన్మార్ వెళ్లిన మన యువకులను థాయిలాండ్ - మయన్మార్ సరి హద్దు మీదుగా అక్రమ రవాణా చేసి, ఇప్పుడు విదేశీ నేరస్థుల సిండికేట్ల నియంత్రణలో సైనికీకరించిన జోన్‌లో బందీలుగా ఉంచారు. వారు క్రూరమైన పని పరిస్థితులు, శారీరక వేధింపులు, మానసిక గాయాలను ఎదుర్కొంటు న్నారు, మరియు తోటి భారతీయ పౌరుల హత్యతో సహా తీవ్ర హింసాత్మక చర్యలను కూడా చూశారు. అలాంటి బాధితుల్లో ముగ్గురు దుర్భరమైన పరిస్థితుల్లో పని చేయవలసి వచ్చింది. యువకుల ఆహారం,ఆరోగ్య సంరక్షణ మరియు కమ్యూనికేషన్ సదుపాయాలు నిరాకరించడం జరిగిందని ఆయన అన్నారు. మరియు వారి ప్రాణ భయంతో జీవిస్తున్నారుఅని మయన్మార్‌లోని భారత రాయబారితో సమన్వయం కుదిరితే, బాధితులు తమ కుటుంబ సభ్యులతో సంప్రదింపులు జరుపుతున్నందున్న అక్కడ చిక్కుకున్న తమ కుటుంబ సభ్యులను వెతుక్కుంటూ మయన్మార్‌కు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు అని అత్యవసరంగా మరియు మానవత దృపదంతో పరిగణించాలని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం మరియు మయన్మార్‌లోని భారత రాయబారి తో మీ సత్వర చర్యతో అమాయక యువకుల ప్రాణాలను కాపాడుతుంది అని యం.పి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి కోరడమైనది. దీనిపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సత్వచర్యలు తీసుకుంటుందని వివరణ ఇచ్చారు.

## నేడు ఆషాడ అమావాస్య పూజకు సర్వం సిద్ధం



**చిట్వేలు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పాత చిట్వేలి లో వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, ఆలయంలో ఆషాడ అమావాస్య పూజలు ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ నిర్వహకులు తెలియజేశారు. భద్రకాళిఅమ్మవారినిఆషాడ అమావాస్య రోజున పూజలు నిర్వహించిన అట్టు నిర్వహించిన కుటుంబాలకు శుభం జరుగుతుందని ఇక్కడ ప్రజల నమ్మకం.అమావాస్య రోజున ప్రత్యేకించిపూజారికార్యక్రమాలు పంచామృత అభిషేకాలు గురువారం, ఉదయం నుండే నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు వెల్లడించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధితో పేద కుటుంబాలకు భరోసా

– బాధితులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** సీఎం సహాయనిధి పేద కుటుంబాలకు వరమని బాధితులకు చెక్కులు అందిస్తూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. బుధవారం మదనపల్లి నియోజకవర్గం,నిమ్మనపల్లి మండలం రెడ్డివారిపల్లిపంచాయతీలో పిట్టావాండ్లపల్లి నందు నర్సింహులు నాయుడుకు రూ.65 వేలు,తవళం పంచాయతీ ఎగువపల్లికు చెందిన ఏ.శివారెడ్డికి రూ.వేలు 76 సీఎం సహాయనిధి చెక్కులు మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి సాదర స్వాగతం పలికి ఘనంగా సన్మానం చేశారు.స్థానిక నాయకులతో కలసి సియం సహాయనిది చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య సేవలు పొందిన కుటుంబాలను అదుకునే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటోందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీఎం సహాయ నిధి ద్వారా పేదకుటుంబాలను అదుకోవడం జరుగుతోందని చెప్పారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బంగారం కేసులో ఇద్దరు మహిళలు అరెస్టు

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలంలో సిఓ కమ్మపల్లి దళితవాడకు చెందిన బొమ్ము ఈశ్వరమ్మ జూలై నెల 14వ తేదీన తన ఇంట్లో దొంగతనం జరిగిందని ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడంతో దానిపై స్థానిక ఎస్సై మహేష్ నాయుడు కేసును నమోదు చేశారు. ఎస్ఐ వివరాల మేరకు ఈశ్వరమ్మ ఇంట్లో బంగారం చోరీ కేసులో మంగళవారం ఇద్దరు మహిళలను అరెస్టు చేసి వారి వద్ద నుండి తొమ్మిది తులాల బంగారు నగలు స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసినట్లు తెలియజేశారు.



# అన్నిరంగాల్లో విఫలమైన కూటమి ప్రభుత్వం

**వారి తప్పులను ఎత్తిచూపితే అక్రమ కేసులు,అరెస్టులు - ప్రజలను మోసం చేయడమే చంద్రబాబు విజన్ - విమర్శలు గుప్పించిన వైఎస్ఆర్సిపి నాయకులు**



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అన్నివిధాలా విఫలమైందని వైఎస్ఆర్సిపి నాయకులు ఆరోపించారు.బుధవారం స్థానిక దేశాయ్ ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గం వైసిపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ బాబు ష్యూరిటి – మోసం గ్యారెంటీపై విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సి బి.నరేష్ కుమార్ రెడ్డి,మాజీ ఏపీఎండిసి చైర్ పర్సన్ షమిమ్ అస్లాం,మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి,పుంగనూరు నియోజకవర్గం నాయకులు నూతనకాలువ శ్రీనాథ్ రెడ్డి,అనూషా రెడ్డిలు పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ క్యూఆర్ కోడ్ ముద్రించిన పోస్టర్లను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలకు జరిగిన నష్టంపై వారిని చైతన్య పరిచే భాద్యత వైసిపి కార్యకర్తలపైనే ఉందని పిలుపునిచ్చారు.ఎన్నికల సమయంలో అమలు కానీ ఎన్నో వాగ్దానాలనిచ్చి అందలమెక్కిన తర్వాత వాటిని అమలు చేయకుండా విస్మరించడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని దుయ్యబట్టారు.సూపర్ సిక్స్ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేసిన దాఖలాలు ఎక్కడలేవన్నారు.అయితే ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత రావడంతో ప్రజల దృష్టిని మరల్చేందుకు సుపరిపాలనలో తొలిఅడుగు పేరుతో ప్రజల ముందుకు వస్తున్నారని విమర్శించారు.ఈ సందర్భంగా ప్రజలు పాలకులను నిలదీయాలని సూచించారు.బాబు ష్యూరిటి మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా క్యూఆర్ కోడును స్కాన్ చేస్తే బాబు ఇచ్చిన హామీ లన్నీ చూపిస్తాయని తెలిపారు.ఈ విషయాల న్నింటిని ప్రజల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. వైయస్సార్సీపి నాయకుల గొంతు నొక్కడం కోసమే రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులు, కార్యకర్తలపైనఅక్రమకేసులుబనాయించి, అరెస్టులు చేస్తూ,జైలుకు పంపు తున్నారని వీటికి ఎవరూ అధైర్యపడవద్దని పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు.పార్టీలో నాయ కులు,కార్యకర్తలు సమన్వయంతో ప్రజల్లో మమేక మై పార్టీని తిరిగి బలోపేతం చేసి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యతమనఅందరిపైఉందన్నారు.ఈ కార్యక్రమంలోవైఎస్ఆర్సిపి స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## చంద్రబాబుతోనే సుపరిపాలన అభివృద్ధి సాధ్యం



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి తెలుగుదేశం పార్టీ చంద్రబాబు తోనే సుపరిపాలనఅభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం నాయకులు శివరాం నాయుడు పేర్కొన్నారు. రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు చమ్మర్తి జగన్ మోహన్ రాజు ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని సంత గేటు వైశ్య బజార్ మేకల వీధి పీలేరు రోడ్డుపరిసరప్రాంతాలలోఇంటింటా సుపరిపాలనపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. తల్లికి వందనంతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 13 వేల రూపాయలు వేసి వారి కళ్ళల్లో ఆనందం చూశారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అభివృద్ధి సుపరిపాలనపై కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు వివరించారు. తెలుగుదేశం నాయకులు సురేష్ నాయుడు, మస్తాన్ బాబు, మహమ్మద్ గౌస్, జనార్ధన, పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుల్లంపేటలో విద్యుత్ దీపాల మరమ్మతులు

**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం పుల్లంపేట గ్రామ పంచాయతీ నందు పారిశుద్ధ్యంలో భాగంగా గ్రామ సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని వీధి దీపముల మరమ్మత్తులు అవసరమైన చోట కొత్త ఎల్ఈడి బల్బులు ఏర్పాటు చెయ్యడం జరిగినది.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముత్త య్య పంచాయతీసిబ్బంది పాల్గొనడంజరిగినది.ఈ సందర్భంగా సర్పంచ్మాట్లాడు తూపంచాయతీలోఎటువంటి ఇబ్బందులు లేకుండావిద్యుత్దీపాల మరమ్మత్తులతో పాటు ,పారిశుధ్యం పైప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామనిఆయన తెలియజేశారు.



# ఘనంగా బీఓబీ 118వ వ్యవస్థాపక దినోత్సవం

- మహతి కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు
- హాజరైన కళాశాల చైర్మన్ డి.అమరనాథ్ రెడ్డి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** బ్యాంకు అఫ్ బరోడా 118వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని మదనపల్లి పట్టణం సిటియం రోడ్డు నందు గల బ్యాంకు బ్రాంచ్ ఆధ్వర్యంలో మహతి కళాశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు.లేటెస్ట్ డెవలప్మెంట్ ఇన్ ఫార్మాసిటికల్ ప్రొడక్ట్స్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.నేడు పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యార్థులకు ఫార్మసిటికల్స్ పై సంపూర్ణ అవగాహనను పెంపొందించడం కోసం వ్యాసరచన పోటీలు బ్యాంకు అఫ్ బరోడా వారి సహకారంతో నిర్వహించడం జరిగిందని కళాశాల చైర్మన్ అమరనాథ్ రెడ్డి,ప్రిన్సిపాల్ ప్రకాష్ రెడ్డిలు పేర్కొన్నారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు ఎంచుకున్న రంగంలో రాణించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.అదేవిధంగాబ్యాంకుఅఫ్ బరోడా మదనపల్లి బ్రాంచ్ మేనేజర్ మహేంద్ర పర్యవేక్షణలో జరిగిన బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పదిమంది విజేతలకు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు.తాము ఆర్థిక లావాదేవీలకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ తమవంతు పాత్రను పోషిస్తున్నామని చెప్పారు.ఇందులో విద్యార్థులను భాగస్వాములు చేసి ప్రోత్సహించడమే తమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్రీవాణి,కోటిరెడ్డి, కళాశాల సిబ్బంది,బ్యాంకు ఉద్యోగులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# 5లీటర్ల నాటు సారాయి స్వాధీనం : ఒక్కరు అరెస్ట్

**కె.విపల్లి మేజర్‌న్యూస్ :** కె.వి పల్లి మండలం, నూతన కాలువ పంచాయతీ, గురకం పల్లి వద్ద ఉప్పుతోళ్ల హరి (60) ను అరెస్ట్ చేసి హరి వద్ద నుంచి ఐదులీటర్లనాటు సారాయి స్వాధీనపరచుకుని ఎక్సైజ్ కేసు నమోదు చేసినట్లుకె.విపల్లిసబ్ఇన్స్పెక్టర్వి.చిన్న రెడ్డప్ప తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తుల సమాచారాన్ని పోలీస్ వారికి అందజేయాలని ప్రజలను కె.వి పల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి చిన్న రెడ్డప్ప కోరారు.



# పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఎదుర్కోలేకనే తప్పుడు కేసులు పెట్టారు

**మాజీ ఎమ్మెల్యే చింతల**



**పీలేరు మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి పుంగనూరుఎమ్మెల్యేపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని కూటమి ప్రభుత్వం ఎదుర్కోలేకనే వారిపై తప్పుడు కేసులు పెట్టారని ఈ కేసులను రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నాయకులుకార్యకర్తలు ధైర్యంగా ఎదుర్కొంటామని పీలేరుమాజీశాసనసభ్యులుచింతల రామచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పీలేరుకు చెందిన వైసిపినాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చింతల మాట్లాడుతూ ప్రియమైన శాస్త్రీయమైన ఆధారాలను లేకుండానే ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా కేసులు పెట్టి రిమాండ్‌కు పంపారని అయినను రాష్ట్రస్థాయిలో అందరం కలిసి ఎదుర్కొంటామని ఇప్పటికే కూటమి ప్రభుత్వానికి 12 నెలలు దాటాయని ఇంకా 3 సంవత్సరాల పది నెలలు ఉన్నదని అవి కాలక్రమేణ జరిగిపోతాయని ఇప్పటికే కూటమి ప్రభుత్వంపై 40 శాతం వ్యతిరేకత ఉందని ఈ వ్యతిరేకత రాను రాను పెరుగుతుందే తప్ప తరగదని ఆయన తెలిపారు. జగన్ మెహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే ఊహించిన రీతిలో ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి అమలు చేశారని కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలమైన చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను నెరవేర్చలేదని వైయస్ ప్రతిపక్ష పార్టీ గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తున్నదని ప్రశ్నించిన వారందరిపై కేసులు పెట్టి భయభ్రాంతులను గురి చేస్తున్నదని ప్రజల పక్షాన నిలబడడానికిమాపై ఎన్నికేసులు పెట్టిన పట్టించుకో మని వాటిని ధైర్యంగా ఎదుర్కొంటామని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాడుతామని ఆయన తెలిపారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి స్వయం కృషితో ఎదిగారని పుంగనూరు పీలేరు రాజంపేట ఎంపీసెగ్మెంట్లలో చెప్పలేనన్నిఅభివృద్ధి కార్యక్రమాలు చేశారని వాటర్ ప్లాంట్లుసొంత డబ్బులతో వేయించా రని, మదన పల్లి పీలేరు నాలుగు రోడ్ల లైన్లు రోడ్డు ఎంపీ మిథున్‌రెడ్డిచోరవతో పనులు జరుగుతున్నదని,మదనపల్లిరాయచోటిల లోకేంద్రీయవిద్యాల యాలు మం జూరు చేయించిన ఘనత ఎంపీ మిథున్‌రెడ్డికే దక్కిందనిచింతల రామచంద్రారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసిఏటి రత్నశేఖర్‌రెడ్డి, ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి సర్పంచ్ డాక్టర్ హబీబ్ భాషా, సఫూర్ భీ, నాగరాజమ్మ, ఆవిద్, షాకీర్, షబ్బీర్, రమేష్ రెడ్డి, పాల్గొన్నారు.

# ప్రభుత్వ,మహిళా చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం - హాజరైన జిల్లాస్థాయి అధికారులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కలెక్టర్,మేజిస్ట్రేట్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు బుధవారం మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ ఆధ్వర్యంలో డివిజినల్ స్థాయి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మిషన్ వాత్సల్య స్కీం,జిల్లా బాలల పరిరక్షణ విభాగం కార్యక్రమాలలో బాగంగా పంచాయతీ సెక్రటరీలు,మండల విద్యా శాకాదికారులు,మహిళా సంరక్షణ కార్యదర్శులు,చైల్డ్ వేల్ఫేరే పొలిసు ఆఫీసర్లు,ఐ.సి.డి.యస్ సూపర్వైజర్లు మరియు సి.డి.పి.ఓలకు బాలల చట్టాలపైన ఒక్క శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారి జి.ఉమాదేవి మాట్లాడుతూ జిల్లా బాల్య వివాహాలు జరిపితే కఠినమైన శిక్షలు విదిస్తామని,బాలల చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా బాలికలు యొక్క అక్షరాస్యత శాతాన్ని మరింతగా పెంచుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,బాలిక నిష్పత్తిని పెంచాలి. సమాజంలో అనాధ బాలలు, పాక్షిక అనాధలు,దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతున్న బాలలు బిక్షాటనకు గురవుతున్న బాలలు,బాల్య వివాహాలకు గురవుతున్న బాలలు మొదలైన రక్షణ సంరక్షణ అవసరమైన బాలలను సంరక్షించుటలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. బాలలను లైంగిక వేదింపులకు గురిచేసినట్లయితే పొలిసు వారి సహకారంతో కఠినమైన శిక్షలు విధిస్తామని తెలియజేశారు. అదేవిధంగా పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేదింపులు (నివారణ,నిషేధ పరిష్కార) చట్టం 2013 (పోక్సో యాక్ట్) అనేది పనిప్రదేశాలలో మహిళలకు లైంగిక వేదింపుల నుండి రక్షణ కల్పించే చట్టం ఈ చట్టం 2013 డిసెంబర్ 9 నుండి అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం అన్ని పని ప్రదేశాలలో స్థానిక ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ ఫిర్యాదులను జిల్లాస్థాయి కమిటీల ద్వారా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలియజేశారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి బి.వినోద్ కుమార్ మాట్లాడుతూ బాలల హక్కులు,జువైనల్ జస్టిస్ యాక్ట్ 2015 ,పోక్సో యాక్ట్ 2012,బాల్యవివాహ నిషేద చట్టం 2006,మొదలైన చట్టాల పైన అవగాహన కల్పించడం జరిగింది. బాలలకు గ్రామ స్థాయి నుంచి ఒక రక్షణ వలయాన్ని ఏర్పాటు చేయుటకు గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగినది ఈ కమిటీ సమావేశాలకుకు మహిళా సంరక్షణ కార్యదర్శులు అధ్యక్షత వహిస్తారు. ఈ సమావేశాల ద్వారా బాలల యొక్క సమస్యలను తెలుసుకోవచ్చు,ఆ సమావేశాలు ప్రతి నెలా మొదటి శుక్రవారం,మూడవ శుక్రవారం జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు,మండల విద్యా శాకాదికారులు,మహిళా సంరక్షణ కార్యదర్శులు,చైల్డ్ వేల్ఫేర్ పొలిసు ఆఫీసర్లు,ఐ.సి.డి.యస్ సూపర్వైజర్లు మరియు సి.డి.పి.ఓలు,బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# హరిహర వీరమల్లు బైక్ ర్యాలీ విజయవంతం : ప్రభుత్వ విప్ శ్రీధర్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం మంగంపేట నుంచి కోడూరు వరకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ నేతృత్వంలో జనసేన శక్తి ప్రదర్శన రైల్వే కోడూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగంపేట నుంచి కోడూరు వరకు నిర్వహించిన హరిహర వీరమల్లు బైక్ ర్యాలీ మహా విజయవంతంగా పూర్తయ్యింది. ఈ బైక్ ర్యాలీ ద్వారా జనసేన కార్యకర్తలు, అభిమానులు తమ ఐక్యతను, నాయకుడిపై ఉన్న అభిమానం మరోసారి చాటిచెప్పారు. బైక్ ర్యాలీ విజయవంతంగా పూర్తి కావడంలో ప్రతి ఒక్కరి సహకారం అమూల్యమైనదని ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్ మరియు తాతం శెట్టి నాగేంద్ర తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలకు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో, నాయకత్వం పట్ల ప్రజల విశ్వాసంతో జనసేన శక్తి ప్రదానంగా నిలుస్తోందని వ్యాఖ్యానించారు. అరవ శ్రీధర్ మాట్లాడుతూ ఈ విజయవంతమైన బైక్ ర్యాలీకి సహకరించిన పోలీస్ శాఖ, ట్రాఫిక్ అధికారులు, స్థానిక నాయకులు, ప్రతి కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. హరిహర వీరమల్లు మహార్యాలీ విజయానికి ఇది శుభారంభం అని పేర్కొంటూ, రైల్వే కోడూరు ప్రజలందరికీ మనఃపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మంగంపేట నుంచి కోడూరు వరకు ప్రజలు చూపిన ఆదరణ, యువత ఉత్సాహం చూసి గర్వపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది కేవలం బైక్ ర్యాలీ కాదు, జనసేనపై ప్రజల భరోసాకు నిదర్శనం అన్నారు.

# సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**కేవి పల్లి మేజర్‌న్యూస్ :** సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహనను పెంపొందించుచు కోవలసిన అవసరం ఎంతైనా ఉంది మండల వ్యవసాయ అధికారి మాధవి అన్నారు కె .వి.పల్లి మండలం తువ్వపల్లి గ్రామం రైతు సేవా కేంద్రంలో సమాచార హక్కు చట్టం 2005 పై మండల స్థాయి మరియు గ్రామస్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై పూర్తిగా అవగాహన కల్పించి వివిధ సెక్షన్లు వివరించారు సెక్షన్ 6,7 (1) ప్రకారం దరఖాస్తు చేసుకున్న వ్యక్తులకు 30 రోజుల్లో సమాచారాన్ని పూర్తిస్థాయిలో ఇవ్వాల్సి ఉందని తెలిపారు సెక్షన్ 4(1)(సి) ప్రకారం కార్యాలయం ఆవరణలో సమాచార హక్కు బోర్డు ఏర్పాటు చేయాలన్నారు ఇందులో పౌర సమాచార అధికారి పేరు హోదా మొబైల్ నెంబర్ సహాయ పౌర సమాచారం అధికారి పేరు హోదా మరియు మొబైల్ నెంబర్ హోదా స్పష్టంగా కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు సెక్షన్ 7లో కాల పరిమితి కులంకుశంగా వివరించారు. సెక్షన్ 8 9లలో బాహిర్గతం నుండి మినహాయించబడిన సమాచార వర్గాలను వివరించారు సెక్షన్ 19(1) ప్రకారం పై స్థాయి అధికారులకు అప్పీల్ చేసుకోవచ్చు అన్నారు సెక్షన్ 20(1) (2) ప్రకారం సమాచారం పూర్తిస్థాయిలలో లేదా సంతృప్తి కలగని సమాచారం ఇవ్వని సందర్భాలలో సమాచార అధికారిపై జరిమానా




క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాచారం తెలుసుకోవడం ప్రజల హక్కు సమాచార హక్కు చట్టం ప్రకారం కోరిన సమాచారం అందుబాటులో లేకుంటే సంబంధిత శాఖల అధికారులకు సదరు దరఖాస్తు బధలాయించవచ్చు అన్నారు రిజక్ట్ చేసిన సందర్భాలలో కారణాలు తెలపాల్సి ఉందన్నారు కావున కోరిన సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత సంబంధించిన సమాచార అధికారిపై ఉందన్నారు ప్రజలు ఈ సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకొని అవసరమైన సమాచారాన్ని ప్రభుత్వ అధికారులకు సంస్థల నుండి పొందగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రవీణ్ బాబు, వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# పి4 బంగారు కుటుంబాలపై గ్రామసభ

## - హాజరైన అధికారులు,ప్రజా ప్రతినిధులు




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని గట్టు,నాయనబావి,మోటుకు గ్రామ పంచాయతీల నందు పి4 బంగారు కుటుంబాలపై గ్రామ సభ సర్పంచుల అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామసభ నందు సమాజంలో అట్టడుగున వున్న పేదరిక కుటుంబాలను అత్యున్నత స్థితిలో వున్న వ్యాపారవేత్తలు, కాంట్రాక్టర్లు,ఎన్‌ఆర్ఐలు,ఎన్జీఓలు మొదలగు వారు దత్తత తీసుకొని వారి జీవితాలలో వెలుగులు నింపాలని తహసీల్దార్ బాబ్ జాన్,మండల అభివృద్ధి అధికాణి కృష్ణవేణిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పేదరికం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పథకంపై గ్రామీణ ప్రజలకు ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు,అవగాహన కల్పించాలన్నారు. ధనికులు పేదలకు,ముఖాముఖి నిర్వహించి తదనుగుణ నిర్ణయాలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఈగ్రామసభకుఆయా గ్రామాల సర్పంచులు,ప్రజా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆదిత్యలో బ్రాడ్‌కాస్టింగ్ సాంకేతికత అభివృద్ధిపై పోస్టర్ ప్రదర్శన



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** బ్రాడ్‌కాస్టింగ్ డేని పురస్కరించుకొని బుధవారం పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) శాఖ ఆధ్వర్యంలో బ్రాడ్‌కాస్టింగ్ సాంకేతికత అభివృద్ధి అనే అంశంపై ఒక పోస్టర్ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులకు బ్రాడ్‌కాస్టింగ్ సాంకేతికత యొక్క పరిణా మాన్ని విశ్లేషించే, అర్థం చేసుకునే మరియు సృజనాత్మకంగా ప్రదర్శించే వేదికను కల్పించడమేన్నారు. విద్యార్థులు అనలాగ్ బ్రాడ్‌కాస్టింగ్ ప్రారంభ దశల నుంచి ప్రారంభించి,డిజిటల్ స్ట్రీమింగ్, 5జి ఇంటి గ్రేషన్,కృత్రిమ మేధస్సుతో నడిచే మీడియా డెలివరీ వంటి ఆధునిక అభివృద్ధుల వరకూ విస్తృత అంశాలపై పోస్టర్లు రూపొందించి ప్రదర్శించారు. ఈ పోస్టర్లను అధ్యాపక బృందం సృజనాత్మకత,సాంకేతిక లోతు, స్పష్టత మరియు అంశానికి అనుగుణత వంటి ప్రమాణాలపై మూల్యాంకనం చేశారు. అదేవిధంగా ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్‌డాక్టర్‌ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు మరియు ఈసీఈ శాఖాధ్యక్షులు డాక్టర్ కె.వి.వరప్రసాద్ హాజరై విద్యార్థుల ప్రయత్నాలను అభినందించారు.

# రాఘవరాజపురం యూనియన్ బ్యాంక్ బీమా పథకాలపై అవగాహన

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండల పరిధిలోని రాఘవరాజపురం పంచాయతీ గంగరాజపురం గ్రామం బుధవారం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి తదితర పథకాలపై అవగాహన కల్పించినట్లు రాఘవరాజపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ మరియు ఆఫీసర్ రాజేష్ తెలిపారు. ప్రతి ఒక్కరూ సైబర్ మోసాల పై అవగాహన కలిగి ఉండి, ఎవరైనా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడినప్పుడు తక్షణమే స్పందించి బ్యాంక్ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పేద ప్రజల ఆశాజ్యోతి సుగవాసి పాలకొండ్రాయుడు

▪ నాన్న ఆశయ సాధన కోసం పనిచేస్తా ▪ మా బాబులు ఏమి చేశారో మీ పెద్దలను అడుగు ▪ 2029లో టికెట్ వచ్చినా, రాకపోయినా పోటీ చేస్తా
▪ రాజకీయంగా దెబ్బతీయాలను కుంటే సమాధానం చెబుతా ▪ చంద్రబాబు, లోకేష్ ఏమి చెప్పారో అదే చేస్తున్నాను ▪ పెద్దాయన సంస్మరణ సభలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పేద ప్రజల గుండె చప్పుడు, ప్రజానాయకుడు, పెద్దాయనగా పిలిపించుకున్న మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ రాయుడు బడుగు, బలహీన వర్గాల ఆశా కిరణం అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి పసాద్ బాబు పేర్కొన్నారు. బుధవారం నాడు రాయచోటి రూరల్ మండలం శిబ్యాల గ్రామం ఒదివేడు బలిజ పల్లెలో స్వర్గీయ సుగవాసి పాలకొండ్రాయుడు సంస్మరణ సభను ప్రజలు, నాయకులు ఏర్పాటు చేశారు. బలిజపల్లె ప్రజల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ప్రసాద్ బాబు హాజరయ్యారు. అనంతరం స్వర్గీయ మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పాలకొండ రాయుడుతో తమకున్న అనుబంధాన్ని బలిజపల్లె ప్రజలు పాత రోజులను గుర్తు చేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం ప్రసాద్ బాబు మాట్లాడుతూ రాయచోటి నియోజక వర్గంలో బడుగు, బలహీన వర్గాలు తల ఎత్తుకుని రాజకీయం చేసే విధంగా ముందుకు పోతున్నానని తెలిపారు. ఎవ్వరైనా మా వాళ్ల జోలికొస్తే నేను ముందుకు రావాల్సి ఉంటుందన్నారు. నేను సంయమనంతో ఉన్నానని తెలిపారు. సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెట్టిస్తున్నానని పుకార్లు చేస్తున్నారని అని నిజం కాదన్నారు. మా కుటుంబ సభ్యులను విమర్శిస్తూ కుక్కలతో పోల్చడం మీ సంస్కృతి అన్నారు. పాలకొండ్రాయుడు 84 సంవత్సరాల వయస్సులో కూడా మీకు మద్దతు ఇచ్చి టిడిపి అభ్యర్థి గెలుపునకు కృషి చేశారన్నారు. వ్యక్తిగత విమర్శలు మానుకోవాలన్నారు. అలా చేస్తే మీ విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. ఒక్కడు బయట ఉన్నాడు, మరొకరు లోపల ఉన్నాడు అని మాట్లాడుతున్నారు అన్నం తింటున్నారా అని విమర్శించారు. సంవత్సరాల కాలం నుంచి తెలుగు దేశం పార్టీ ఏ కార్య క్రమాలకు అయినా నన్ను పిలిచారా అని ప్రశ్నించారు. అయినా కూడా నా వెంట ఉన్న కార్యకర్తలను, నాయకులకు పార్టీ కార్యక్రమాలకు వెళ్లాలని సూచించానన్నారు. మీరు పిలవక పోయినా నేను విజయవాడలోని మీ కార్యాలయానికి వచ్చి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అడిగాను. అలాంటి వ్యక్తిని కోవర్టు అని అంటారా అని ప్రశ్నించారు. నన్ను టార్గెట్ చేసి మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. పాలకొండ్రాయుడు సంస్మరణ సభల్లో ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజలకు అన్యాయం జరగకుండా ముందుకపోతున్నానని తెలిపారు. 2029 వరకు రాయచోటి నియోజక వర్గ ప్రజల కోసం పోరాడుతూ కార్యకర్తల ఎదుగుదల కోసం పాటు పడుతానని తెలిపారు. ప్రసాద్ బాబుపైన కోపం ఉంటే తీర్చుకోండి నేను భయపడే ప్రసక్తి లేదన్నారు. రాజకీయంగా పనిచేసిన వ్యక్తులను ఎందుకు పక్కన పెడుతున్నారని ప్రశ్నించారు. టిడిపి కోసం పోరాటం చేసిన వ్యక్తులకే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. టిడిపి కార్యకర్తల, నాయకుల కోసం తగ్గి అయిన మాట్లాడుతానని, అన్యాయం చేస్తే ముందు ఉండి నడిపిస్తానని తెలిపారు. కోవర్టులు అని, పార్టీ ద్రోహులని ముద్ర వేసి పార్టీ నుంచి భయటకు పంపించాలని చూస్తే భయటకు పోయే వాడు ప్రసాద్ బాబు కాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు నాపై నమ్మకం ఉన్నంత వరకు టిడిపిలో ఉంటానని స్పష్టం చేశారు. 2029లో టిడిపి టిక్కెట్ కోసం పోరాడుతానని, రాకపోతే స్వాతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తానని తెలిపారు. ప్రజలను పక్కదోవ పట్టిస్తూ వ్యక్తిగత దూషణలు చేస్తూ పనిచేయడం కరెక్టు కాదన్నారు. నాన్న బ్రతికున్నంత వరకు ఒక్కటే చెప్పారని, నీతి, నిజీయితీగా బతకాలని, ప్రజలను దోపిడి చేసి బతకాల్సిన అవసరం లేదన్నారు. ఆ పరిస్థితి వస్తే రాజకీయాలు వదిలేయాని చెప్పారని తెలిపారు. నాకు తెలిసి ఇంత వరకు తప్పు చేయలేదని, భవిష్యత్తులో కూడా ఎలాంటి తప్పు చేయను అని స్పష్టం చేశారు. అందరి ఆశీస్సుల కోసం గ్రామ గ్రామాన తిరుగు తున్నానని తెలిపారు. నాన్న మరోక మాట చెప్పారని పేద ప్రజలు ఎవ్వరైనా సమస్యలతో నీ దగ్గరకు వస్తే గౌరవించి పనిచేస్తే ప్రజలు ఆ నాయకుడిని గుండెల్లో పెట్టుకుంటారని నేను కూడా అదే బాటలో నడుస్తున్నానని తెలిపారు. ఎన్నో బెదిరింపులు, ఎన్నో ఆంక్షలు పెడుతున్నా భయపడకుండా ముందుకు పోతానని తెలిపారు. నెల రోజుల్లో మున్సిపాలిటీలోని వార్డు వార్డులలో గ్రామ గ్రామాన తిరుగుతానని తెలిపారు. స్థానిక సంస్థల్లో, మున్సిపాలిటీలో నిజమైన కార్యకర్తలు పోటీ చేస్తే వారి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. నాకు సొంత అజెండా ఏదీ లేదని, నా స్వార్థ రాజకీయాల కోసం ఎవ్వరిని ఇబ్బంది పెట్టకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నా అధిష్టానం చంద్రబాబు, లోకేష్ అని, వాళ్లు ఏమి చెబితే అది చేస్తానని సూచించారు. నేను ఎవ్వరికి భయపడాల్సిన అవసరం లేదని, రాయచోటి నియోజక వర్గంలో నన్ను గుండెల్లో పెట్టుకుని చూసుకునే ప్రజలు ఉన్నారన్నారు. రాజకీయంగా పాలకొండ్రాయుడికి అండగా నిలిచిన నాయకుల కోసం పనిచేస్తానన్నారు. నీ వ్యాపారులు నీవు చూసుకో రాజకీయంగా రాయచోటి నాకు రాసి ఇచ్చినారు మేము చూసుకుంటూం అంటే కుదరదు అన్నారు. మీ చేతనయితే ప్రజలకు సహాయం చేయాలన్నారు. 15 సంవత్సరాల తర్వాత రాయచోటి ప్రజలు టిడిపిని గెలిపించారని అలాంటి ప్రజలను బాగా చూసుకోవాలన్నారు. పాలకొండ్రాయుడు ప్రజల్లో ఏ నమ్మకం పెట్టుకున్నాడో ఆ నమ్మకాన్ని పోనివ్వకుండా కృషి చేస్తానన్నారు. పాలకొండ్రాయుడు ఏ నాడు పార్టీని మోసంచేయలేదన్నారు. మాబాబులుఏమిచేశారో, చేయలేదో అందరికి తెలుసునని అన్నారు. మా బాబులు ఏమి చేశారోమీపెద్దలను అడిగి తెలుసుకోవాలన్నారు. స్వలాభం కోసం పాటు పడలేదన్నారు. 2014,2019లో టిక్కెట్ రాకపోయినాపక్కకుపోలేదన్నారు. రాజకీయంగా దెబ్బ తీయాలనిచూస్తేత్వరలోగట్టిగాసమాధానం చెబుతా నని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుట్టబాబు, జనసేన పార్టీ రామ్ శ్రీనివాస్, బలిజపల్లె గ్రామస్తులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్పేస్ ఎడ్యుకేషన్ ఎక్స్పో అవగాహన సదస్సును ప్రారంభించిన కలెక్టర్



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేటలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారంస్పేస్ ఎడ్యుకేషన్ ఎక్స్పో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు. స్పేస్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా విచ్చేయగా, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ డ్రోన్ ఎలా ఎగురవేయాలి అనే అంశంతో పాటు,సైన్స్ పరికరాలను ప్రదర్శించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. వీరంతా భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని తమ అభిమతమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి లు ఉపాధ్యాయులు ఎమ్మార్వో పీర్ మున్ని రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నిజమైన బంగారు కుటుంబాలను గుర్తించి ప్రోత్సహిద్దాం



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** మండల వ్యాప్తంగా పి4 సర్వేలో నిజమైన బంగారు కుటుంబాలను గుర్తించాలని ఎంపీడీవో రామచంద్ర తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డితెలిపారు. బుధవారంమండలంలోని నారాయణరెడ్డిపల్లి సంబేపల్లి దేవపట్ల నాగిరెడ్డిగారి పల్లి పంచాయతీలలో ఎంపీడీవో రామచంద్ర మోట కట్ల గ్రామ సచివాలయంలో తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి గ్రామసభలు నిర్వహించారు. బంగారుకుటుంబాలఎంపికజాబితాలోతప్పులుఉంటేసవరించాలని తెలియజేశారు. దారిద్రరేఖకుదిగువనఉన్నకుటుంబాన్ని ఆర్థికంగా ప్రోత్సహించేందుకు కొంతమందిధనవంతులు ముందుకు వచ్చి ఇలాంటి కుటుంబాలను ఆదుకొని ఆర్థికంగా ప్రోత్సహించాలని తెలియజేశారు. గ్రామ సభలో జాబితాను తెలియజేశారు బంగారు కుటుంబాల ఎంపిక నిక్కచ్చిగా ఉండాలని తెలిపారు

## ఈ కంపు మేము భరించలేం ఈ దోమల దగ్గర కుట్టించుకోలేం

▪ సంవత్సరాలు గడిచిన సమస్యకు పరిష్కారం దొరకదా ▪ ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు అనారోగ్యం





**చిట్వేలు మేజర్ న్యూస్ :**
మండల కేంద్రంలోని సింగనమల వీధి దర్గా వద్ద వంకను తలపించేలా వర్షం పడితే చాలు అడుగు పెట్టాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. సంవత్సరాలు గడిచిన చిట్వేలి గరువు పల్లి, ప్రధాన రహదారి ఈ దారిపై వర్షం పడితే చాలు ఆ ప్రాంతంలో నీళ్లు నడిరోడ్డుపై నిలబడతాయి కానీ ఎవరికీ పట్టదు అది ఎందుకంటే ప్రజల ఆరోగ్యం మంట కలిసి పోతుందే తప్ప మాకేమవుతుందన్న నిర్లక్ష్యంతో ఉన్నారనే భావన ప్రజల్లో అధికారులపై ఏర్పడింది. స్కూలుకు వెళ్లే ఆ వీధికి చెందిన పిల్లలు వెళ్లాలంటే బురదలో అడుగుపెట్టి ఆ మురికి నీటిలో వెళ్లాలి ఎన్నో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా దర్గాకు వెళ్లే ముస్లిం మైనార్టీలు ఆ బురదలో కాలు పెడుతూ దర్గాలోకి వెళ్లాలన్నా బాధపడుతున్నారని ఆ దర్గా భక్తులు ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితి నెలకొంది. దర్గాలో నిద్ర చేసే భక్తులు దుర్వాసన దోమల బెడదతో అల్లాడిపోతున్నామనిఆవేదనవ్యక్తంచేస్తున్నారు. మరి సింగనమాల వీధికి చెందిన ప్రజలు జ్వరాలు ప్రబలి మలేరియా,టైఫాయిడ్వంటిజ్వరాలతో బాధపడుతున్నామని సింగనమల వీధి ప్రజలు నాయకులకు అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నా ఈ సమస్యకు పరిష్కారం దొరకడం లేదని ఉన్నత స్థాయి అధికారులు చివర చూపి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుకుంటున్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** కార్యకర్తల కష్టసుఖాలు తెలుసుకుంటూ వారికి అండగా ఉంటానని రాష్ట్ర టిడిపి ప్రచార కార్యదర్శి, సీనియర్ టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు తెలిపారు. బుధవారం సంబేపల్లి మండలం గురిగించుకుంట గ్రామం దిన్నెపల్లెలో శెట్టిపల్లి కృష్ణారెడ్డి దశదిన కర్మకాండ కార్యక్రమానికి హాజరయ్యారు. శెట్టిపల్లి కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులతో యోగక్షేమాలపై మాట్లాడారు తమ కుటుంబం నమ్ముకున్న కార్యకర్తలకు వెన్నంటే ఉంటామని తెలియజేశారు. స్థానిక పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు .పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉర్దూ భాషాభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలి

– ఉర్దూభాషకు విస్తృత ప్రచారం కల్పించాలి – జిల్లాలో యునాని మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలి – కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.కే.బాషా డిమాండ్






**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఉర్దూ భాషాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని,బడ్జెట్ నందు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషా డిమాండ్ చేశారు.బుధవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉర్దూ భాషకు జాతీయస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు.అన్నమయ్య జిల్లాలో యునాని మెడికల్ కళాశాలతోపాటు ఉర్దూ ఉన్నత విద్యను అభ్యసించడానికి కళాశాలలు ఏర్పాటు చేయడంతోపాటు కొనసాగుతున్న ఉర్దూ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ పట్టణ ప్రజలకు యునాని ఆసుపత్రులను చేరువ చేసి వైద్యులను మందులను అందుబాటులోకి తీసుకు రావాలన్నారు.భారతదేశంలో ఉర్దూ భాషకు హిందీకి, ఉర్దూకు అరబ్బీకి విడదీయరాన్ని అనుబంధం ఉందని గుర్తుచేశారు.ఉర్దూ భాషను మాట్లాడితే దేశవ్యాప్తంగా రానించే అవకాశం ఉంటుందని తెలిపారు.ఇటీవల కాలంలో ఉర్దూ భాషకు ప్రభుత్వ ప్రాధాన్యత తగ్గిందని, మౌలిక వసుతుల కొరత ఉపాధ్యాయుల కొరత,ఉర్దూ అకాడమీలలో పుస్తకాలు కొరతతో ఉర్దూ విద్యార్థులకు అవ రోదంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మదనపల్లి లో దీర్ఘ కాలంగా అసంపూర్తిగా ఆగిపోయిన షాదీ మహల్ నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రజలకు అంకితం చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయంలో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా చొరవ చూపాలనివిజ్ఞప్తిచేశారు.అదేవిధంగా ముస్లిం మైనారిటీలు పేదరికంతో వెనుకబడి ఉన్నారని అలాంటి కుటుంబాలు వివాహాలుచేసుకోవడంభారీఖర్చుతోకూడుకున్న నేపథ్యంలో ప్రభుత్వమే ప్రతి నియో జకవర్గంలోన షాదీ మహల్స్ నిర్మాణాన్నిచేపట్టాలనికోరారు.మదనపల్లి నియోజకవర్గంలో ఉర్దూ భాషను అభ్యసిస్తున్న విద్యార్థులను ప్రోత్సహించే విధంగా వారికి ఉర్దూ లైబ్రరీలు ఏర్పాటు చేయడం,పోటీ పరీక్షకు సన్నద్ధం కావడానికి అవసరమైన పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావటం,ఉర్దూ ఉన్నత విద్యను అభ్యసించే విధంగా కాలేజీలను ఏర్పాటు చేయడమే కాకుండా,ప్రభుత్వ కార్యాలయాలపైన ఉర్దూ భాషతో బోర్డులు ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.ముస్లిం మైనార్టీలను విద్యావంతులను చేయడానికి ఉర్దూ భాష వారికి దోహద పడుతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఉర్దూ ద్వితీయ అధికారిక భాషగా కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఉర్దూ విద్యాభివృద్ధికి నిధులు కేటాయించి ఉర్దూ విద్యా సంస్థలనుఅభివృద్ధిచేసేచర్యలుచేపట్టాలనివిజ్ఞప్తి చేశారు. ఉర్దూఅకాడమీలనుమరింతబలోపేతం చేసి పూర్తిస్థాయిలో నిధులుకేటాయించితద్వారామైనార్టీవిద్యార్థుల విద్యాభివృద్ధికినైపుణ్యఅభివృద్ధికితోడ్పాటునుఅందించాలని కోరారు. గుర్రంకొండలో ఉర్దూ లైబ్రరీ సమస్యల వల యంలో చిక్కుకున్నదని,నిధులకొరతపాఠకులకు వసతులు, వార్తా పత్రికలుఅందుఅందు బాటులోకి తీసుకురాలేని పరిస్థితిపై ఎస్.కె.బాషా స్పందించారు. దీనిపై ప్రభుత్వ అధికారులు స్పందించి సమస్యలు పరిష్కారం చేసి గుర్రంకొండ ఉర్దూ లైబ్రరీనిఆదర్శంగాతీర్చిదిద్దాలని కోరారు.ఉద్యోగాల కోసం ఉర్దూ అభ్యసించిన విద్యార్థులు పోటీలో నిలబడాలంటే లైబ్రరీలు వారికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వం అవసరమైన పుస్తకాలను సమాకూర్చాలని విజ్ఞప్తి చేశారు.

## రోడ్లకు అడ్డంగా నిర్మించిన ట్రాన్స్ఫార్మర్లను తొలగించాలి

– బీవైఎస్ ఆధ్వర్యంలో ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయం ఎదుట నిరసన



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలో రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్లను తొలగించాలని బహుజన యువసేన బీవైఎస్ ఆధ్వర్యంలోఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ మదనపల్లెలో పలుచోట్ల కమర్షియల్ పర్పస్ కోసం తీసుకున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను యాజమాన్యం వారు వారి సొంత స్థలాల్లో కాకుండా రోడ్లకు అడ్డంగా నిర్మించి ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారని,మరికొంతమంది ట్రాన్స్ఫర్లను చాలా తక్కువఎత్తులోనిర్మించి,కనీసంవాటికిసేఫ్టీకంచెనుకూడా నిర్మించకుండా ప్రజల ప్రాణాలకు ముప్పు ఉన్న ట్రాన్స్ఫర్లపై చర్యలు తీసుకోవాలన్నారు.గతంలో ఫిర్యాదు మేరకు స్థానిక సబ్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ వారి సిఫార్సు మేరకు విద్యుత్ అధికారులు అక్రమంగా నిర్మించిన ట్రాన్స్ఫార్లను వెంటనే తొలగించాలని నోటీసులు జారీ చేశారని,నోటీసులు జారీ చేసి సుమారు 50 రోజుల్లో అవుతున్న తొలగించలేదని,నోటీసులు జారీ చేసిన ఏమాత్రం పట్టించుకోకుండా అక్రమంగా కట్టిన ట్రాన్స్ఫర్లను తొలగించకుండా ఉంటే అధికారులు ఎందుకుతొలగించడంలేదనిఆయనప్రశ్నించారు.అవినీతికి పాల్పడడం తోనో, అధికార ప్రలోభాలకు లోనవడంతోనో,బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులే చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమన్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్న చర్యలు తీసుకోలేదంటే,ప్రజల ప్రాణాలుంటే లెక్క లేదా అంటూ పునీత్ ప్రశ్నిం చారు.కావున ఇప్పటికైనా సంబంధిత ప్రజల సమస్యల దృష్ట్యా ,ప్రజలప్రాణాలుదృష్ట్యావెంటనేఅక్రమంగా నిర్మించిన ట్రాన్స్ఫార్లను తొలగించి,ప్రమాదం పొంచి ఉన్న ట్రాన్స్ఫారాల చుట్టూ సేఫ్టీ కంచెను ఏర్పాటుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో సంబంధిత మంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకుని వెళ్లి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాల చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు జిలాని బాషా, హరికృష్ణ,శశి కుమార్,వినయ్, శ్రీనివాసులు, నిజాం ,బాలకృష్ణ,సాయి కిరణ్, దేవేష్,చైతన్య,ఇమ్రాన్ పాల్గొన్నారు.

## తిరుమలకు పాదయాత్రగా తరలిన పామిడి భక్తులు



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనార్థం ఈ నెల17వ తేది గురువారం అనంతపురం జిల్లా పామిడి నుంచి శ్రీ బావసార క్షత్రియ భజన మండలి బృందం కన్వీనర్ వేణుగోపాల్ రావు నేతృత్వంలో భక్తులు పాదయాత్రగా 70 మంది భక్తులు దర్శనానికి బయలుదేరి పాదయాత్ర చేస్తూ భక్తులు తమతో ఆహారం, నీరు మరియు ఇతర అవసరమైన వస్తువులను తీసుకు వెళతూ భక్తులు మార్గమధ్యంలో భజనలు చేస్తూ, పాటలు పాడుతూ, దేవుని నామాన్ని జపిస్తూ ముందుకు సాగుతూ 23వ తేది బుధవారం నాటికి ములకలచెరువు చేరుకు న్నారు. పాదయాత్ర ఇదే విధంగా కొనసా గిస్తూ 29వ తేదీ మంగళవారం నాటికి తిరుమలకు చేరుకుంటామని తిరుమల చేరుకున్న తర్వాత వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని, తమ మొక్కుబడులు చెల్లిం చుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు చంద్రమౌళి, వెంకటరాయుడు, మురళి, సుందర్రావు, జగదీష్ రావు, రవికుమార్, కస్తూరిబాయి, అశోక్ కుమార్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు నూతన మండల సమన్వయ కమిటీ ఎన్నిక



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం, సిఐటియు నూతన మండల సమన్వయ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ ప్రకటించారు. బుధవారం సాయంత్రం మంగంపేట, చెన్నకేశవ గుడి వద్ద, సిఐటియు సమన్వయ కమిటీ సమావేశం, రాధా కుమారి అధ్యక్షతన, జరిగినది. ఈ సమావేశానికి, ముఖ్య అతిథులుగా, సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి, ఎస్ శ్రీలక్ష్మి, పాల్గొన్నారు. మాట్లాడుతూ సిఐటియు, నాయకత్వం దేశ స్వాతంత్ర ఉద్యమంలోనూ, స్వాతంత్రానంతరం కూడా, కార్మికుల హక్కులు కోసం రాజీ లేని పోరాటం చేస్తుందన్నారు. ఐక్యత ,పోరాటం, నినాదంతో, సిఐటియు1970లో ఏర్పడిందన్నారు. కుల మతాలకతీతంగా, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ కోసం, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు తొలగిస్తుందన్నారు. పెట్టుబడుదారుల ప్రయోజనం కోసం, కార్మికుల శ్రమను దోపిడీ చేసేందుకు, పనిగంటల పెంచుతున్నారన్నారు. కనీస వేతనాలు, అమలు చేయడం లేదన్నారు, స్కీంవర్కర్లను, అంగన్వాడి ఆశ, ఆనిమేటర్లు, మధ్యాహ్న భోజనం, గౌరవ వేతనం పేరుతో ప్రభుత్వాలు దోపిడీ చేస్తున్నాయన్నారు. వీరికి సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం, ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలన్నారు, అంగనవాడి, వీఆర్ఏల వేతనాలు పెంచాలన్నారు. అసంఘటిత కార్మికులకు, సమగ్ర చట్టం చేయాలన్నారు. బరైటీస్ సబ్సిడీ కింద ముడిసరికిచ్చిమూసివేసిన, బరైటీస్ మిల్లులు తెరిపించాలన్నారు. కార్మికులకు ఉపాధి కల్పించాలన్నారు. మండలంలో ఉద్యోగులు కార్మికులు, సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రైవేట్ హాస్పిటల్ పై దృష్టి సారించండి



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం లో కనీస విద్యార్హత లేనివారిచేత రోగులకు వైద్యం చేయిస్తున్నారు అని వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, వైద్య శాఖ జిల్లా అధికారులు ప్రైవేట్ హాస్పిటల్ పై దృష్టి సారించాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ అన్నారు. కనీస విద్యార్హత లేని వారి చేత రోగులకు వైద్యం చేయిస్తున్న ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాల పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్న డ్రగ్ ఇన్స్పెక్టర్ పై కూడా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా ఇష్టానుసారంఎటువంటిపరీక్షలు చేయకుండా ఆపరేషన్లు చేసి ప్రాణాలు పోవడానికి కారణం విదితమే. ప్రైవేట్ హాస్పిటల్ లో ఆగడాలు రోజు రోజుకు శృతిమించిపోతున్నాయని వైద్యం వికటించి ప్రాణాలు పోయినా ఎంతో కొంత ఇస్తే వెళ్ళిపోతారులే అనే రీతిలో పేద ప్రజల ప్రాణాలు పోయాయనే పశ్చాత్తాపం కూడా లేకుండా ప్రజలప్రాణాలకులక్షల విలువ కట్టి విషయాన్ని బయటకు రాకుండా మేనేజ్ చేసుకుంటున్నారని ఎద్దేవాచేశారు. ఇప్ప టికైనా ప్రైవేట్ ఆసుపత్రుల పై ఉన్నతాధికా రులు తనిఖీలు నిర్వహించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలనిఆయనడిమాండ్ చేశారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారణ చేపట్టిన ఏపీ డి ప్రతాప్



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ : రైల్వేకోడూరు మండలం మాధవరంపోడు గ్రామ సచివాలయంలో జిల్లా స్థాయి ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత శాఖ ఏపీ డి ప్రతాప్ విచారణ చేపట్టడం జరిగినది ఈ విచారణలో అక్కడ పనిచేస్తున్న ఉపాధి కూలీలను అందరినీ పిలిపించి ఒక్కొక్కరి దగ్గర స్టేట్మెంట్ తీసుకోవడం జరిగినది. అంతేకాకుండా కంప్లైంట్ చేసిన గూడూరు సుబ్రహ్మణ్యం రాజు ను పిలిపించి ఎవరు పని చేస్తున్నారు ఎక్కడ పని చేస్తున్నారు ఎన్ని రోజులు నుంచి పని చేస్తారన్న విషయాన్ని వందరోజుల పాస్ పుస్తకంలో చూసి ఆ డేటాను వారి దగ్గర నుంచి సేకరించి అక్కడ ఏమి జరుగుతుందన్న విషయాల గురించి కూలీల నుంచి క్లుప్తంగా విషయాలను తెలుసుకోవడం జరిగినది. అక్కడ వచ్చిన కూలీల దగ్గర కూడా సంతకాలు సేకరించడం జరిగినది.అంతేకాకుండా అక్కడికి చేరుకున్న కూలీలను ఒక్కొక్కరిని పిలిచి ఫీల్డ్ అసిస్టెంట్ మునిచంద్ర గురించి అడిగి తెలుసుకోవడం జరిగిందని. గత ఆరు నెలలుగా అనారోగ్య కారణంగా ఉపాధి పనికి వెళ్లకుండా ఆసుపత్రులు చుట్టూ తిరుగుతున్న గూడూరు సంపూర్ణ పేరుతో కూడా ఆమె ఎవరికీ ఉపాధికార్డు ఇవ్వడం లేదని కానీ పనికి వెళ్లకపోయినా ఇప్పటికీ ఆమె పనికి వచ్చినట్టు మస్టర్లు ప్రజెంట్ వేస్తూనే ఉన్నారని ఆయన రికార్డు పూర్వకంగా తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. మాధవరం పోడు ఫీల్డ్ అసిస్టెంట్ పై వచ్చిన కంప్లైంట్ పై పూర్తి విచారణ చేపట్టి ఏదైనా కూడా రికార్డు సరిలేకపోతే అతనిపై పూర్తి చర్యలు తీసుకుంటామని ఏపిడి ప్రతాప్ మీడియా వారికి తెలియజేశారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏపీవో మృత్యుంజయ నాయుడు శాఖ సిబ్బంది హాజరయ్యారు.



## స్వర్గీయ గునిపాటి రామయ్య విగ్రహానికి నివాళులు అర్పించిన చైర్మన్ కె కె చౌదరి



ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్ : రైల్వేకోడూరు టిడిపి సీనియర్ రాష్ట్ర నాయ కులు, రాజంపేట మాజీ పార్లమెంట్ సభ్యులు, స్వర్గీయ గునిపాటి రామయ్య ఘాట్‌ని సందర్శించి కుమారులు, టిడిపి యువనాయకులు, గునిపాటికిరణ్‌తోకలిసిరామయ్యవిగ్రహానికినివాళులుఅర్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీగ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె కె చౌదరి .ఈ కార్యక్రమములో కూటమి నాయకులు, కార్యకర్తలు యువత సభ్యులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనానికి నిప్పు - పోలీసులకు ఫిర్యాదు

మదనపల్లి టౌన్,మేజర్‌న్యూస్ : ఇంటిముందు నిలబెట్టిన ద్విచక్రవాహనానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో కాలిపోయింది.ఈ మేరకు బాధితుడు బుధవారం తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు.బాధితుని ఫిర్యాదు మేరకు మదనపల్లె మండలం,కోళ్లబైలు గ్రామం,బాబుకాలనీకి చెందిన మేస్త్రి పాపన్న తన ఇంటి ముందు పల్సర్ వాహనాన్ని యధావిధిగా పార్కు చేసి పడుకున్నాడు.అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు పెట్రోల్ పోసి తగలబెట్టారు.బుధవారం నిద్రలేచి చూడగా బైకు మొత్తం కాలిపోయింది.తనకు కాని వారు ఎవరో వాహనానికి నిప్పుపెట్టారని,లక్ష విలువైన పల్సర్ బైక్ పూర్తిగా కాలిపోయిందని బాధితుడు వాపోయాడు. ఫిర్యాదు తీసుకున్న పోలీసులు విచారణ చేస్తున్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన తహశీల్దార్



సుండుపల్లె మేజర్‌న్యూస్ : సుండుపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తాసిల్దార్ మహబూబ్ చాంద్, బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించడంతోపాటు ఓపి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాను తీసుకొచ్చిన చెక్లిస్ట్ ప్రకారము వివరాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు సమయపాలన పాటించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మంచి వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేయాలన్నారు. అలాగే ఆసుపత్రికి వచ్చిన రోగులను పరిశీలించి సక్రమంగా వైద్య సేవలో అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎంత మంది ఉన్నారని, అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో తాగునీటి ప్రాబ్లం ఉందని మీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వారానికోసారి పంచాయతీ సిబ్బంది క్లీనింగ్ చేయించాలని కార్యక్రమంలో డాక్టర్లు దిలీప్ కుమార్. ఫార్మసిస్టు నటేష్, సూపర్వైజర్ సదాశివారెడ్డి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నలుగురు కోడిపందాల రాయుళ్ళు అరెస్ట్

కె.విపల్లి మేజర్‌న్యూస్ : కె.వి పల్లి మండలం, వద్దకుంట పంచాయతీ, మంచాల మంద వద్ద కోడి పందెం ఆడుతున్న 04 ని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 4200 రూపాయల,2 కోళ్లను స్వాధీన పరుచుకుని గేమింగ్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేసినట్లు కె.వి పల్లి సబ్ ఇన్స్పెక్టర్ వి.చిన్న రెడ్డప్ప తెలిపారు. పేకాట, కోడి పందాలు, నాటు సారాయి అమ్మకం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తుల సమాచారాన్ని పోలీస్ వారికి అందజేయాలని ప్రజలను ఇన్స్పెక్టర్ చిన్న రెడ్డప్ప కోరారు.

## 50 ఏళ్ల పైబడిన స్వర్ణకారులకు పింఛన్ మంజూరు చేయాలి

– ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి – అఖిల భారతీయ స్వర్ణకార సంఘం జాతీయ కార్యదర్శి అప్పినపల్లి భాస్కరాచారి

మదనపల్లె,మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 50 సంవత్సరాల వయస్సు దాటిన 1లక్షా 62 వేల స్వర్ణకారుల కుటుంబాలు ఉన్నాయిని వారి ఆరోగ్యాన్ని పరిగణలోనికి తీసుకుని స్వర్ణకారులకు పింఛన్ మంజూరు చేయాలని అఖిల భారతీయ స్వర్ణకార సంఘం జాతీయ కార్యదర్శి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ నేడు రెడీమేడ్ బంగారు ఆభరణాల వల్ల స్వర్ణకారులు (బంగారు పనివారికి) పనిలేకుండా పోయిందన్నారు.నూటికి నూరుశాతం బంగారు పనులు లేక చాలా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్వర్ణకారుల సంక్షేమం,అభివృద్ధి గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టి వారి కుటుంబాల అభివృద్ధికి శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు.ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్,రాష్ట్రంలో స్వర్ణకార నాయకులు సమక్షంలో పెద్దఎత్తున సమావేశాలు ఏర్పాటు చేసి కార్య చరణ ప్రతి పాదనలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి నాయకుల ముందు ఉంచడం జరుగు తుందన్నారు.పెరిగిపోయిన బంగారం ధరలు,కార్పొరేట్ వ్యవస్థ వల్ల స్వర్ణకారుల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈనెల 27న ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో జరిగే



అఖిల భారతీయ స్వర్ణకార సంఘం జాతీయ కార్యవర్గ సమావేశంలో దేశం, రాష్ట్రంలోని స్వర్ణకారుల పరిస్థితులపై చర్చలు జరుగుతాయని పేర్కొన్నారు. దీనికిఅఖిలభారతీయ స్వర్ణకార సంఘం అధ్యక్షులు యష్ పాల్ చోహన్,ప్రధాన కార్యదర్శి రవివర్మల ఆధ్వర్యంలో పలు తీర్మానాలు జరుగుతాయని డాక్టర్ అప్పినపల్లిభాస్కరాచారిస్పష్టం చేశారు.ఏపీలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణకారుల కోసం ప్రత్యేక డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామని తెలిపారు. విధులు నిధులు కూడా వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.